కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
కార్యాలయం నందు పని చేయుటకు
సబ్ ఎడిటర్ కావలెను.
సెల్: 9393949345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 268 విశాఖపట్నం, 10 ఆగస్టు 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

చదువు అనే బ్రహ్మాస్త్రం ప్రతి ఒక్కరి చేతిలో ఉండాలి

అమరావతి: ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా అమలుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బుధవారం శ్రీకారం చుట్టారు. ఇందుకు అర్హులైన 18,883 జంటలకు రూ. 141.60 కోట్ల ఆర్థిక సాయాన్ని తన క్యాంపు కార్యాలయం నుంచి సీఎం వైఎస్ జగన్ బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేశారు.

ఆడపిల్లల చదువులను ప్రోత్సహిస్తూ...

ఈసందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేవుడి దయతో ఈ రోజు మరో మంచి కార్యక్రమానికి ఇక్కడ నుంచే శ్రీకారం చుడుతున్నామన్నారు. వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా అనే ఈ రెండు చదువులను మరింత ప్రోత్సహిస్తూ.. ఆడపిల్లలు గొప్పగా చదివేటట్టు ప్రోత్సహిస్తూ.. ఆ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచే మంచి కార్యక్రమాలని పేర్కొన్నారు.

'ఈ రోజు పేద తల్లిదండ్రులందరూ తమ పిల్లలను గొప్పగా చదివించి, వారి పెళ్లి కూడా గౌరవప్రదంగా అప్పులు పాలవ్వకుండా బాగా చేయాలని కోరుకుంటారు. అలా జరగాలని ఆశిస్తారు. అలా పేదరికంలో ఉన్న నా ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు,

(మిగతా 2లో)

నేటి నుండి విశాఖలో జనసేన మూడో విడత వారాహి విజయ యాత్ర

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జనసేన మూడో విడత వారాహి విజయ యాత్ర ఈనెల 10వ తేదీ నుండి 19వ తేదీ వరకు విశాఖలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి టి.శివశంకర్ వెల్లడించారు. బుధవారం ఓ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 10వ తేదీ మధ్యాహ్నం పవన్ కళ్యాణ్ వైజాగ్ చేరుకుంటారని, సాయంత్రం 5 గంటలకు జగదాంబ జంక్షన్ వద్ద వారాహి వాహనం పై నుండి ప్రసంగిస్తారని తెలిపారు. ఈ నెల 19 వరకూ పవన్ ఉమ్మడి విశాఖ జిల్లాలోనే పర్యటిస్తారన్నారు. ఆగస్టు 15న మాత్రం మంగళగిరిలో జెండా వందనం చేస్తారని అన్నారు. ఈ వారాహి యాత్ర అష్టైశ్వర్యాల కోసం ప్రత్యేకంగా మూగి శ్రీనివాసరావు నేతృత్వంలో మీడియా కమిటీ ఏర్పాటు చేసామన్నారు.

ఇటీవల జనసేన పార్టీలో చేరిన మాజీ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ వారాహి యాత్ర వల్ల ఎక్కడా ప్రజలకు గానీ, శాంతి భద్రతలకు గానీ ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. అయినప్పటికీ కొన్ని చోట్ల పోలీసులు సెక్షన్ 30 అంటూ అశ్వంకులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. మూడో విడత వారాహి యాత్రలో విశాఖ జిల్లాలోని అర్బన్ సమస్యలపై దృష్టి పెడతారని పేర్కొన్నారు. ఈ పది రోజుల్లో జనవాణి, బహిరంగ సభలు, వారాహి పై నుండి ప్రసంగాలు ఉంటాయని తెలిపారు.

ఏపీపీఎస్సీ పరీక్షల హాల్ టికెట్లు విడుదల

అమరావతి: ఏపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ ల్యాబ్స్ అండ్ ఫుడ్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో శానిటరీ ఇన్స్పెక్టర్ పోస్టులకు రాత పరీక్ష ఆగస్టు 19 నుంచి 21 వరకు నిర్వహించనున్నారు. హాల్‌టికెట్లు కమిషన్ వెబ్‌సైట్‌లో ఉంచామని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని ఏపీపీఎస్సీ ప్రకటించింది. హాల్ టికెట్లు ఆగస్టు 18వ తేదీ లోగా డౌన్‌లోడ్ చేసుకోవాలని ఏపీపీఎస్సీ కార్యదర్శి ప్రదీప్ కుమార్ సూచించారు. ఆగస్టు 18 నుంచి 20వ తేదీ వరకు కొన్ని సాంకేతిక కారణాల రిత్య సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్‌కు అంతరాయం ఏర్పడుతుందని.. ఉలోపు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని కార్యదర్శి ప్రదీప్ కుమార్ వివరించారు.

ఆగస్టు 21, 22 తేదీల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ (ఎఈఈ) పరీక్ష

వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఇంజినీరింగ్ సర్వీసుల పోస్టుల భర్తీకి సంబంధించి.. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ రాత పరీక్షను ఆగస్టు 21, 22 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ తన ప్రకటనలో తెల్పింది. ఈ పరీక్ష హాల్

(మిగతా 2లో)

తిరుమలలో పూర్వపు స్థితి యథాతథంగా పునరుద్ధరించండి

● అస్మ మతస్తుడని వస్తున్న ఆరోపణపై వాస్తవం వెల్లడించండి ● జనసేన నాయకుడు లంకిశెట్టి బాలాజీ డిమాండ్

మచిలీపట్నం, (విశాఖ సమాచారమ్): తిరుమలలో ఎన్నో ఏళ్ల నుండి భక్తులకు ముఖ్యంగా సామాన్య మధ్య తరగతి వారికి అందుబాటులో వున్న దర్శనం, వసతి రేట్లు అసాధారణంగా పెంచటం జరిగిందని కనుక వెంటనే మీరు పదవీ భాద్యతలు చేపట్టి మొదటగా పూర్వం వలే యథాతథా స్థితి కి తీసుకురావాలని కృష్ణా

(మిగతా 2లో)

అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నమెంట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ 1984 లో ఈస్ట్ పాయింట్ కాలనీ (ఉడా పార్క్) దగ్గర స్థాపించబడినది అని ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్, వైజాగ్ గౌరవ కార్యదర్శి ఎం ఎస్ ఎస్ రాజు తెలిపారు. ముద నర్సోవ వద్ద గల క్లబ్ లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశము నందు యిది రెండవ గోల్ఫ్ క్లబ్ అని గుర్తు చేశారు. తరువాత 1964 లో ముడసర్లోవ గ్రామములో ప్రభుత్వం 100 ఎకరములు ఆట ఆడినారు మొత్తం భారతదేశం నుంచి, ఆరు ప్రపంచ దేశాలు శ్రీలంక, నేపాల్, బంగ్లా దేశ్ నుంచి పాల్గొనుచున్నారు. ఈ అధికారిక ప్రపంచ గోల్ఫ్ ఆటలో వచ్చిన ర్యాంకింగ్ పాయింట్స్ అన్నియూ వారు పాల్గొనే ఒలంపిక్స్ , ప్రపంచ ఈవెంట్స్ కి అర్హతసాధించుటకు దోహదపడతాయి అన్నారు. ఈ టోర్నమెంట్ యూరో స్పోర్ట్స్, సోషల్ మీడియా స్ట్రీమింగ్ ఏ బీ పీ న్యూస్ దూరదర్శన్ ప్రత్యక్ష ప్రసారం చేయబడును అన్నారు.

ఈ టోర్నమెంట్ గోల్ఫ్ ప్రమాణాలు, ఆతిథ్యం, పర్యాటక రంగాన్ని ప్రోత్సహిస్తూ దేశంలో ఉన్న పారిశ్రామిక సంస్థలను మిక్కిలి ఆకర్షిస్తుంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో విశాఖపట్నం నగరం ఒక ఆర్థిక, పారిశ్రామిక , సాంస్కృతిక రాజధాని. ఈ టోర్నమెంట్ వల్ల ఇండియాలో విశాఖపట్నం గోల్ఫ్ ఆటకి ఒక గమ్యం ,ఆంధ్ర ప్రదేశ్ కి ఒక బ్రాండింగ్ కాబడుతుంది. టోర్నమెంట్ విజయవంతమైన తరువాత గోల్ఫ్ క్లబ్ కు ప్రపంచ గోల్ఫ్ పటములో ఒక స్థిరమైన, ఖచ్చితమైన స్థానం లభించుటయే కాకుండా విశాఖపట్నం నగరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంతో ఆకర్షణ లభించును అని పేర్కొన్నారు. మీడియా

(మిగతా 2లో)

గొడవలకు దారితీసిన చంద్రబాబు వ్యాఖ్యలు

ఇటీవల టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మదనపల్లెలో పర్యటించిన సంగతి తెలిసిందే. అయితే అక్కడ ఆయన చేసిన వ్యాఖ్యల వల్ల గొడవలు జరగడంతో ఒకటి కాదు రెండు కాదు మొత్తం ఆరు కేసులు నమోదయ్యాయి. ఆగస్టు 4న మదనపల్లెలోని అంగళ్ళు సెంటర్లో ఆయన చేసిన వ్యాఖ్యల కారణంగా జరిగిన గొడవపై నిన్నటి వరకు 6 కేసులు నమోదైనట్లు అన్నమయ్య జిల్లా ఎస్పీ గంగాధర్ రావు తెలిపారు. ఇక వివరాల్లోకి వెళ్తే అన్నమయ్య జిల్లా మదనపల్లి నియోజకవర్గంలోని అంగళ్ళ వద్ద మొదట తీసుకున్న పర్మిషన్ రూట్లో కాకుండా అకస్మాత్తుగా చంద్రబాబు రూట్ మ్యాప్ ను పార్టీ వర్గాలు మార్చాని ఆరోపణలు వచ్చాయి. మొదట రెండు రూట్ మ్యాప్ లు ఇచ్చి వాటికి అనుమతి తీసుకొని చంద్రబాబు పర్యటన జరుగుతున్న రోజు ఆ సమయంలో అంగళ్ళ సర్కిల్ కు రాగానే ఊరి బయటనుంచి కాకుండా ఊరి లోపల నుంచి వెళ్లడంతో పక్కా ప్లాన్ ప్రకారం అల్లర్లు జరిగాయని జిల్లా ఎస్పీ గంగాధర్ రావు అన్నారు .మొదట చంద్రబాబు టూర్ జరుగుతున్న సమయంలో కొందరు వైసీపీ నేతలు అలానే అక్కడి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఉన్న ఉమాపతి రెడ్డి.. చంద్రబాబుకు ప్రొటెక్షన్లకు సంబంధించిన మెమొరాండం ఇచ్చేందుకు వెళ్లగా చంద్రబాబు కావాలనే వారిని తోసేయండి ఇక్కడి నుంచి పంపేయండి అని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతోనే గొడవ ప్రారంభమైందని పేర్కొన్నారు. అందులో భాగంగానే నిన్న సాయంత్రం ఏడు గంటలకు ఉమాపతి రెడ్డి వచ్చి కంప్లైంట్ ఇవ్వడంతో కేసు నమోదు చేశామని జిల్లా ఎస్పీ అన్నారు . ఏ 1 గా చంద్రబాబు, ఏ2 గా దేవినేని ఉమా , ఏ3 గా అమర్నాథ్ రెడ్డి తోపాటు మరికొందరు టీడీపీ నేతలపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు.అందులో భాగంగా దాదాపు 11 సెక్షన్లు కింద కేసు నమోదు అయిందని క్రిమినల్ యాక్టివిటీస్, రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం, స్థానిక ఎమ్మెల్యేను పరుష పదజాలంతో దూషించడం, గొడవ జరిగేందుకు ప్రేరేపించడం వంటి సెక్షన్లు అందులో ఉన్నాయని ఎస్పీ గంగాధర్ రావు తెలిపారు . ఇప్పటివరకు ఈ కేసుకు సంబంధించి ఎవరిని అదుపులోకి తీసుకోలేదని ఈ కేసులో పాటు అంగళ్ళ దగ్గర జరిగిన గొడవకు సంబంధించి మరో 5 కేసులు నమోదయ్యాయని మొత్తంగా ఆరు కేసులు ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకు నమోదు చేశామని ఆయన అన్నారు . ప్రాథమిక విచారణ జరుపుతున్నామని కేసు పూర్వపరాలు

(మిగతా 2లో)

సంధ్య ఆత్మహత్య కేసులో ట్విస్ట్

ఆటోడ్రైవర్‌కు అర్ధరాత్రి ఫోన్..

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సంధ్య విశాఖ జిల్లాలో సంపులో పడి ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. కాగా, ఈ కేసులో కొత్త ట్విస్ట్ చోటుచేసుకుంది. నిన్న(మంగళవారం) అర్ధరాత్రి సంధ్య ఫోన్ నుంచి ఆటో డ్రైవర్‌కు ఫోన్ వెళ్లడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే, సంధ్య పిల్లల్ని సరసు ఆటో డ్రైవర్ ప్రతీరోజూ స్కూల్‌కు తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు.

ఇదిలా ఉండగా.. మర్రిపాలెం ప్రకాశ్ నగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లోని నీటి సంపులో మృగ్గురు మృతదేహాలు బుధవారం లభించాయి. మృతులను తల్లి సంధ్య, పిల్లలు గౌతమ్, అలేఖ్యలుగా గుర్తించారు. కాగా, చనిపోయిన వారు

(మిగతా 2లో)

అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ తెలిపారు. బుధవారం ఉదయం దక్షిణ నియోజకవర్గంలోని వెలం పేట పరిధిలో 91 మరియు 98 నెంబరు గల పోలింగ్ బూత్ పరిధిలో గల ఇంటింటికి ఓటరు సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బి ఎల్ ఓలు డోర్ టు డోర్ వెరిఫికేషన్ కు వచ్చినప్పుడు

(మిగతా 2లో)

ఆర్ఎంపీ వైద్యులకు ఆయుర్వేద అవగాహన

ఉత్తరాంధ్ర జిల్లాలలోని ఆర్ఎంపీ, పీఎంపీ, ఎల్ఎల్ఎం వంటి ప్రైవేట్ గ్రామీణ వైద్యులకు ఆయుర్వేద వైద్యంలోని కొన్ని ప్రధాన అంశాలపై అవగాహన కల్పించేందుకు, చర్చించేందుకు ఈనెల 13వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు విశాఖ నగరంలోని విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం మొదటి అంతస్తులో గల సమావేశ మందిరంలో సదస్సు ఏర్పాటు చేసినట్లు గంగోత్రి హెర్బల్స్ మేనేజింగ్ డైరెక్టర్ శర్మ ఎస్. ఆకెళ్ల. ఆ సంస్థ విశాఖ నగర ప్రతినిధి కొప్పల రామ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

మధుమేహ రోగులు, నిరంతరం జలుబుతోనూ, ఊపిరితిత్తుల సమస్యలతోనూ బాధపడేవారికి ఖచ్చితమైన వైద్యం ఎలా చేయాలో, ఎటువంటి మందులు వినియోగించాలో తెలియజేసేందుకు, ఆర్ఎంపీ వైద్యుల సందేహాలకు విస్తృతమైన సమాధానాలు ఇచ్చేందుకు ప్రఖ్యాత ఆయుర్వేద వైద్యులు డాక్టర్ సుధీర్ జోషి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని రామ్‌కుమార్ తెలియజేశారు. నగరంలోని, చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన ఆయుర్వేద వైద్యులు, ఆయుర్వేద వైద్యం పట్ల ఆసక్తి కలిగిన వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునేవారు 9393949345 నెంబరుకు వాట్సప్ ద్వారా తమ వివరాలు ముందుగా పంపితే అవకాశం కల్పిస్తామని వారు తెలిపారు.

ఈ జైల్లో ఉండలేను..

ఇస్లామాబాద్: తోషాఖానా కేసులో అరెస్టై.. జైల్లో ఉన్న పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌ను ఓ టీకటి గదిలో ఉంచినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాను ఆ పురుగుల జైల్లో ఉండలేనని.. అక్కడ నుంచి తీసుకెళ్లండని న్యాయవాదులతో వాపోయారు. సీ-క్లాస్ వసతులున్న జైల్లో పెట్టారని.. ఆ జైలు గదిలోనే పూర్తిగా నిర్బంధిస్తారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినట్లు పాక్ మీడియా వెల్లడించింది.

అవినీతి కార్యకలాపాల కేసులో ఇమ్రాన్‌ఖాన్‌కు ఇస్లామాబాద్ ట్రయల్ కోర్టు మూడేళ్ల జైలు శిక్ష విధించింది. దీంతో వెంటనే అరెస్టు చేసి.. పంజాబ్ ప్రావిన్సులోని అటక్ జైలుకు తరలించారు. అయితే, జైల్లో చిన్న టీకట గదిలో ఆయన్ను ఉంచారని.. అందులో దీపాలు, ఈగలు ఉన్నాయని తనను కలిసిన న్యాయవాదుల ముందు ఇమ్రాన్ ఖాన్ వాపోయారట. ఈ జైల్లో ఉండలేనని.. ఇక్కడ నుంచి తీసుకెళ్లమని కోరినట్లు న్యాయవాదులు వెల్లడించారు. ఎన్ని ఇబ్బందులున్నా ఇమ్రాన్ ఆత్మస్థైర్యంతోనే ఉన్నారని.. బానిసత్వానికి తలొగ్గనని చెప్పినట్లు పాక్ మీడియాకు వివరించారు.

మరోవైపు అటక్ జైల్లో ఉన్న తమ అధినేత ఇమ్రాన్‌ఖాన్‌ను అదియాల జైలుకు మార్చాలని.. ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరుతూ పాకిస్థాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ పార్టీ సభ్యులు ఇస్లామాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇదే సమయంలో ఇమ్రాన్‌పై అయిదేళ్లపాటు అనర్హత వేటు వేస్తున్నట్లుగా పాక్ ఎన్నికల సంఘం ప్రకటించింది.

నేటినుండి విశాఖలో పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): విశాఖలో ఈ నెల 10 నుండి 19 వరకు జరిగే వారాహి మూడో దశ యాత్ర జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన అనకాపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి పర్చూరు భాస్కరరావు కోరారు. గురువారం ఉదయం 11 గంటలకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారని ఈ సందర్భంగా ఘనస్వాగతం పలికేందుకు ఇప్పటికే భారీ ఎత్తున సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. అక్కడ నుండి విశాఖ దాస్పల్ల హోటల్ కు పవన్ కళ్యాణ్ చేరుకుంటారని ఆయన తెలిపారు. అనంతరం విశాఖలో బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తారన్నారు. వారాహి యాత్రలో భాగంగా మరునటి రోజు జనవాహని కార్యక్రమం కూడా పవన్ కళ్యాణ్ నిర్వహిస్తారని ఆయన అన్నారు. విశాఖ, అనకాపల్లి జిల్లాలో భూ ఆక్రమణ పరిశీలిస్తారని, అలాగే ఇటీవల వృద్ధరాలును తరిమారన్న వాలంటీర్ సంఘటన ఈ ప్రాంత ప్రజలకు వివిధమేనని ఆ వృద్ధురాలి ఇంటిని కూడా పవన్ కళ్యాణ్ సందర్శిస్తారు అన్నారు. భూములు భూ కుంభకోణం విస్తున్నపేట ప్రాంతానికి కూడా పవన్ కళ్యాణ్ వస్తారని ఆయన చెప్పారు. పరిశ్రమల మంత్రి అమర్నాథ్ పవన్ కళ్యాణ్ ప్రభుత్వం పై స్పందించే విమర్శలకు కౌంటర్లు ఇచ్చే బదులు రాష్ట్రానికి రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చే విషయంలో శ్రద్ధ కనబరిస్తే మంచిదని హితవు పలికారు. పాలవరం ప్రాజెక్టు తేదీలతో సహా ప్రకటనలు గుప్పించి ప్రారంభోత్సవం చేస్తామని గొప్పలు చెప్పుకున్న వైసిపి ప్రభుత్వం చేతులెత్తేసిన కేంద్ర ప్రభుత్వమే పాలవరాన్ని పూర్తి చేస్తారని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రముఖ చలనచిత్ర హీరో చిరంజీవి రాష్ట్ర ప్రభుత్వం పాలవరం ప్రాజెక్ట్, రోడ్లు అభివృద్ధిపై, శ్రద్ధ చూపిస్తే బాగుంటుందని సూచిస్తే అందుకు మంత్రి అమర్నాథ్ మంత్రి బొత్స పేర్ని నాని కొడాలి నానిలతో పాటు చిరంజీవిపై దిగజారుడు విమర్శలు చేయడం తగదన్నారు. కేంద్ర మంత్రిగా చిరంజీవి ఏం అభివృద్ధి పనులు చేశారు చెప్పాలని ప్రశ్నించిన అమర్నాథ్ పరిశ్రమల శాఖ మంత్రిగా తాను చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని భాస్కర్ రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టూరిజం మంత్రిగా దేశవ్యాప్తంగా చిరంజీవి చేపట్టిన అభివృద్ధి పనులను పత్రికల వారికి వివరించారు. మరొకసారి అవకాశం వస్తే ఎటువంటి పొరపాట్లు లేకుండా పరిపాలన అందిస్తానని జగన్మోహన్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ కు మళ్లీ అవకాశం ఇచ్చి మోసపోయే పరిస్థితుల్లో ప్రజలు లేరని ఆయన అన్నారు. ఒకసారి పవన్ కళ్యాణ్ అవకాశం ఇవ్వాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని భాస్కర్ రావు అన్నారు. మహిళలు పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా చూడాలని ఎదురుచూస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజాభిమానంతో జనసేన విజయ కేతనం ఎగురవేస్తుందని ఆయన అన్నారు.

పంచాంగం

గురువారం 10-08-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షఋతువు
అధిక శ్రావణ మాసం

తిథి : బ. నవమి ఉ. 07.38
నక్షత్రం : కృత్తిక ఉ. 06.59
వర్జ్యం : రా. 11.19 ల 12.57

జీవిఎంసి క్రికెట్ జట్టు ఘనవిజయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ క్రికెట్ జట్టు ఎన్నాల్ జట్టుపై ఘనవిజయం సాధించిందని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలుపుతూ టీం మేనేజర్ సన్నీ ని అభినందించారు. జివిఎంసి పరిధిలోని జంక్ మైదానంలో బుధవారం జరిగిన క్రికెట్ మ్యాచ్ లో జివిఎంసి, ఎన్ఆర్ఏ జట్టు తలపడ్డాయని, విశాఖ డిస్ట్రిక్ క్రికెట్ అకాడమీ ఇన్విటేషన్స్ ఫుల్ సీ అధ్వర్యంలో ఈ మ్యాచ్ జరిగిందన్నారు. ఫుల్ సీ మ్యాచ్లో జివిఎంసి జట్టు రెండు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించిందని, ఇద్దరి కెప్టెన్ల సమక్షంలో ఎంపైర్ టాస్ వేయగా టాస్ గెలిచి మొదటగా బ్యాటింగ్ చేసిన ఎన్నాల్ హాస్పిటల్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టానికి 143 పరుగులు చేసిందన్నారు. లక్ష్మీ ప్రసాద్ 29 పరుగులు, సునీల్ 40 పరుగులు చేశారని, జివిఎంసి తరపున కెప్టెన్ శివ 3 వికెట్లు, అనిల్ 3 వికెట్లు, రాజు రెండు వికెట్లు తీసుకున్నారన్నారు. అలాగే జివిఎంసి జట్టు 8 వికెట్లు నష్టపోయి విజయానికి అవసరమైన పరుగులు చేసిందని, నరేష్ కుమార్ 24 పరుగులు, సునంద్ 33 పరుగులు, ప్రకాష్ 28 పరుగులు చేసి జివిఎంసి జట్టు విజయంలో కీలక పాత్ర వహించారని పేర్కొన్నారు. ఎన్నాల్ హాస్పిటల్ జట్టు తరపున జపి నాయుడు 3 వికెట్లు తీసుకున్నారు.

పంచాయతీ నిధులపై ఈ నెల 10న కలెక్టరేట్ వద్ద బిజెపి ఆందోళన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన నిధులను దారి మళ్లించిన నిధులను వెంటనే ఆయా పంచాయతీలకు జమ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న కలెక్టరేట్ వద్ద ధర్నా , ఆందోళన చేపట్టనున్నట్లు బిజెపి అనకాపల్లి నియో జకవర్గ ఇన్చార్జ్ ఎం మూలకొండయ్య, పార్టీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని నెహ్రూ చౌక వద్ద మహా ధర్నా నిర్వహించి అనంతరం ర్యాలీగా కలెక్టరేట్ కి వెళ్లి ఆందోళన చేపడతామన్నారు. పార్టీలక తీతంగా నిర్వహించే ఈ ఆందోళనలో అన్ని పంచాయితీల సర్పంచులు పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇ క్కడ చదువులో వారి ఏపిలో ఉన్న బిజెపి జిల్లా కార్యాలయంలో వారు ఎలేకరులతో మాట్లాడారు. మూలకొండయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పంచాయతీ రాజ్ చట్టాన్ని వక్కనపెట్టి తన చట్టాలను పంచాయతీల్లో అమలు చేస్తున్నారని అన్నారు. పంచాయతీల నిధులను దారి మళ్లించి గ్రామాల్లో పంచాయతీ వ్యవస్థను వైసిపి ప్రభుత్వం నీరుగార్చిందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందరీశ్వరుని విమర్శించే స్థాయి జగన్మోహన్ రెడ్డికి ఇతర వైసీపీ నేతలకు లేదన్నారు. బేషరతుగా జగన్మోహన్ రెడ్డి పురందరీశ్వరికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎంపీలకు ఇస్తున్న నిధులు ఎక్కడ ఖర్చు చేస్తున్నారో వివరాలు తెలపాలని అన్నారు. అక్రమంకు అడ్డాగా మారిన జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్ రాష్ట్రానికి తెచ్చిన పరిశ్రమలు వివరాలను ప్రజలకు తెలపాలన్నారు. బిజెపి జిల్లా కన్వీనర్ ఈర్లే శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పంచాయితీలకు ఇచ్చే నిధులను ఖర్చు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఎవరిచ్చారు అని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డేటి నాగేశ్వరరావు, ఎస్సి మోర్చా నాయకుడు ఎం కొండలరావు, ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, ఎం నర్సింగ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ మహిళా, ఒంటరి పురుష ఉద్యోగులకు ఏకంగా 730 రోజులు సెలవులు

న్యూఢిల్లీ: కేంద్రప్రభుత్వ సర్వీసుల్లో ఉన్న మహిళా, ఒంటరి పురుష ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. పిల్లల సంరక్షణ నిమిత్తం ఏకంగా 730 రోజులు సెలవులకు అర్హులని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ బుధవారం లోక్‌సభకు లిఖితపూర్వకంగా వెల్లడించారు.

" సివిల్ సర్వీసులు, కేంద్ర వ్యవహారాలతో సంబంధమున్న శాఖలు, విభాగాల్లో నియమించబడ్డ ప్రభుత్వ మహిళా, ఒంటరి పురుష ఉద్యోగులకు తమ పిల్లల సంరక్షణ సెలవులకు (Child care leave) అర్హులు. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (Leave) రూల్స్, 1972లోని రూల్ 43-సీ ప్రకారం ఉద్యోగులకు సెలవులు లభిస్తాయి. ఉద్యోగులు తమ పూర్తికాల సర్వీసులో గరిష్ఠంగా 730 రోజులు సెలవులకు అర్హులు. ఈ విషయంలో జీవించి ఉన్న ఇద్దరు పెద్ద పిల్లల వయసు 18 ఏళ్ల వరకు, అంగవైకల్యమున్న పిల్లల విషయంలో వయసుకు పరిమితిలేదు" అని మంత్రి జితేంద్ర సింగ్ పార్లమెంట్‌కు వివరించారు.

గర్భిణిపై సామూహిక అత్యాచారం.. నిందితులకు 20ఏళ్ల జైలు శిక్ష

గుంటూరు: ఉమ్మడి గుంటూరు జిల్లా రేపల్లె రైల్వే స్టేషన్‌లో నాలుగు నెలల గర్భిణి అయిన ఎస్సి మహిళపై భర్త కళ్లెదుటే నిందితులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన కేసులో న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. ఇద్దరు నిందితులపై నేరారోపణలు రుజువు కావడంతో రేపల్లె నేతాజినగర్‌కు చెందిన పాలబోయిన విజయకృష్ణ (20), పాలదురి నిఖిల్ (25)కు 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ గుంటూరు జిల్లా నాలుగో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. ఇదే కేసులో ఏ3గా ఉన్న నిందితుడు మైనర్ కావడంతో తెనాలి పోక్సో కోర్టులో విచారణ జరుగుతోంది.

ఏం జరిగిందంటే?

2022 మే ఒకటో తేదీ అర్ధరాత్రి.. నాలుగు నెలల గర్భిణి అయిన ఎస్సీ మహిళ.. భర్త, ముగ్గురు పసిబిడ్డలతో రైల్వే ఫ్లాట్‌ఫాంపై ఆదమరిచి నిద్రిస్తున్న వేళ.. కామాంధులు రెచ్చిపోయారు. భర్తతో కావాలని గొడవ పెట్టుకుని మరీ ఆమెపై సామూహిక అత్యాచారానికి తెగబడ్డారు. భర్త, పిల్లలతో కలిసి ఉపాధి పనుల కోసం మరో ప్రాంతానికి వలస వెళ్తూ మార్గమధ్యలో రేపల్లె రైల్వేస్టేషన్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఆమెపై (25) భర్త కళ్లెదుటే ఈ పాపిక చర్యకు పాల్పడ్డారు. ఇద్దరు యువకులు సామూహిక అత్యాచారానికి తెగబడగా మరొకరు ఈ దారుణానికి సహకరించారు. తనను బాధపెట్టి అత్యాచారానికి పాల్పడుతుంటే భర్త కళ్లెదుటే ఆమె భర్తను నిర్భంధించారు. బాధితురాలిని ఫ్లాట్‌ఫాం చివరి వరకూ ఈడ్చుకుంటూ వెళ్లి భర్త కళ్లెదుటే ఆమెపై అత్యాచారానికి తెగబడ్డారు. రైల్వేస్టేషన్‌లోనే ఈ ఘోరం జరిగింది. మద్యం మత్తులో ఉన్న నిందితులు ఆమెను చిత్రహింసలకు గురిచేశారు. ఈ కేసులో రేపల్లె నేతాజినగర్‌కు చెందిన పాలబోయిన విజయకృష్ణ (20), పాలదురి నిఖిల్ (25), గతంలో పలు దొంగతనం కేసుల్లో నిందితుడైన మరో బాలుడిని నిందితులుగా గుర్తించి పోలీసులు వారిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. నిందితులపై నేరం రుజువు కావడంతో ఏ1, ఏ2కి 20ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఏ3 మైనర్ కావడంతో తెనాలి పోక్సో కోర్టులో విచారణ జరుగుతోంది

వెంటనే స్పందించి అక్కడకు చేరుకునే వరకూ ఓ దుండగుడు అత్యాచారానికి పాల్పడుతూనే ఉన్నాడు. ఈ హృదయవిదారకమైన ఘటన బాపట్ల జిల్లా రేపల్లె పోలీస్ స్టేషన్‌కు 200 మీటర్ల దూరంలో, రేపల్లె రైల్వేస్టేషన్‌లో అర్ధరాత్రి దాటాక ఒంటి గంట సమయంలో చోటుచేసుకుంది.

జుట్టు పట్టుకుని ఫ్లాట్‌ఫాంపై ఈడ్చుకెళ్లి..

కృష్ణా జిల్లా నాగాయలంకలో ఉపాధి పనుల నిమిత్తం బాధితురాలు.. భర్త, ముగ్గురు పిల్లలతో కలిసి శనివారం ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నుంచి బయల్దేరారు. గుంటూరు, తెనాలి మీదుగా రేపల్లె రైల్వేస్టేషన్‌కు శనివారం రాత్రి 11.30 గంటల సమయంలో చేరుకున్నారు. అప్పుడు నాగాయలంక వెళ్లేందుకు బస్సులు లేకపోవటంతో బాధిత కుటుంబం రైల్వేస్టేషన్‌లోనే నిద్రించింది. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ముగ్గురు యువకులు వారి వద్దకు వచ్చారు. బాధితురాలి భర్తను నిద్రలేపి బైం ఎంతయిందని అడిగారు. తన వద్ద వాచీ లేదని అతను సమాధానమిస్తుంటంతో.. ఆ ముగ్గురూ అతని గొంతు నులిమి ఊపిరాడకుండా చేశారు. అతని పద్దనున్న రూ.750 లాక్కున్నారు. బాధితురాలు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా.. వారిలో ఇద్దరు ఆమెను బట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లారు. మరొకరు ఆమె భర్తను నిర్భంధించారు. బాధితురాలిని ఫ్లాట్‌ఫాం చివరి వరకూ ఈడ్చుకుంటూ వెళ్లి భర్త కళ్లెదుటే ఆమెపై పాపకృత్యానికి తెగబడ్డారు. మద్యం మత్తులో ఉన్న నిందితులు ఆమెను చిత్రహింసలకు గురిచేశారు. ఈ కేసులో రేపల్లె నేతాజినగర్‌కు చెందిన పాలబోయిన విజయకృష్ణ (20), పాలదురి నిఖిల్ (25), గతంలో పలు దొంగతనం కేసుల్లో నిందితుడైన మరో బాలుడిని నిందితులుగా గుర్తించి పోలీసులు వారిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. నిందితులపై నేరం రుజువు కావడంతో ఏ1, ఏ2కి 20ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఏ3 మైనర్ కావడంతో తెనాలి పోక్సో కోర్టులో విచారణ జరుగుతోంది

కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ వివాహం



మచిలీపట్నం: కృష్ణా జిల్లా మచిలీపట్నం జాయింట్ కలెక్టర్ (జేసీ) డా.అపరాజిత సింగ్ నిస్వర్ కుజూర్ మ్యారేజ్ చేసుకుని ఆదర్శంగా నిలిచారు. రాజస్థాన్‌కు చెందిన అపరాజిత సింగ్.. అదే రాష్ట్రానికి చెందిన ట్రైనీ ఐపీఎస్ దేవేంద్రకుమార్‌ను వివాహమాడారు. మచిలీపట్నం కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో జిల్లా రిజిస్ట్రార్ సమక్షంలో పెళ్లి చేసుకున్నారు.

ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా కార్యాలయ ఉద్యోగులు, స్నేహితుల సమక్షంలో అపరాజిత, దేవేంద్రకుమార్ పరస్పరం దండలు మార్చుకున్నారు. యూపీ కేడర్‌కు చెందిన దేవేంద్రకుమార్.. హైదరాబాద్‌లోని పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్నారు. వివాహం అనంతరం నూతన దంపతులు గుడ్డవల్లేరు మండలం వేమవరంలోని శ్రీకొండాలమ్మ అమ్మవారి దర్శనానికి వెళ్లారు.

(మొదటి పేజీ తరువాయిలు)

చదువు అనే బ్రహ్మాస్త్రం ప్రతి ఒక్కరి చేతిలో ఉండాలి

మైనార్టీలు, నా దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని అవివాహిత కోసమే ఈ పథకం.

వారి జీవితాల్లో వెలుగులు నింపాలని, అప్పులు పాలయ్యే పరిస్థితి లేకుండా, రాకుండా పెళ్లిళ్లు జరిగే పరిస్థితి రావాలని ఆ పిల్లలు బాగా చదివి ప్రతి ఒక్కరూ డిగ్రీవరకు వెళ్లే పరిస్థితి రావాలన్న తలంపుతో ఈ కార్యక్రమం చేస్తున్నాం.

18,883 జంటలకు రూ.141 కోట్ల ఆర్థిక సహాయం.

ఈ ఏడాది ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించి పెళ్లిళ్లు అయిన వారితో పాటు 2023 జనవరి నుంచి మార్చి వరకు వివాహాలు అయి వారిలో కూడా ఏ కారణంగానైనా సర్టిఫికెట్ సకాలంలో సమర్పించలేకపోవడం, అధికారులు తనిఖీకు వచ్చినప్పుడు ఆ సమయంలో లేకపోవడం వంటి కారకాల కారణాలతో.. ఆ పీరియడ్‌లో రానివారుంటే, అలా మిగిలిపోయిన వారిని కూడా ఇందులో కలిపి ఇవాళ ఈ సహాయం చేస్తున్నాం. మొత్తంగా 18,883 జంటలకు సంబంధించి ఈ రోజు రూ.141 కోట్ల ఆర్థిక సహాయం తల్లుల ఖాతాల్లోకి జమ చేస్తున్నాం.

గతేడాది అక్టోబరు నుంచి ఈ యేడాది మార్చి వరకు రెండు విడతల్లో ఈ పథకాన్ని అమలు చేశాం. ఇవాళ మూడో విడత ఇస్తున్నాం. ఇవాళ ఇస్తున్నదానితో కలిపి.. ఈ మూడు విడతల్లో రూ.267 కోట్లు .... పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేశాం. ఈ కార్యక్రమంలో ఇప్పటికే 35,551 జంటలకు మేలు జరుగుతుంది. ప్రతి ఏడాది మూడునెలలకొకమారు చొప్పున ఎలుగు విడతల్లో కళ్యాణమస్తు కార్యక్రమం జరుగుతుంది. ఒక నెలపాటు వెరిఫికేషన్ పూర్తి చేసి, మూడు నెలలకు సంబంధించిన ఆర్థిక సహాయం అందజేస్తారు.

ఏపీపీఎస్సీ పరీక్షల హాల్ టికెట్లు విడుదల

టికెట్లను కమిషన్ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు కమిషన్ కార్యదర్శి ప్రదీప్ కుమార్ తెలిపారు. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) విధానంలో ఆగస్టు 21వ తేదీన మధ్యాహ్నం, ఆగస్టు 22వ తేదీన ఉదయం, మధ్యాహ్నం ఈ పరీక్ష ఉంటుందని ఆయన వివరించారు. వెబ్‌సైట్‌లో టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విభాగంలో టౌన్‌ప్లానింగ్ అండ్ బిల్డింగ్ ఓవర్‌సీర్ పోస్టుల హాల్ టికెట్లు.. ఆంధ్రప్రదేశ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విభాగంలో టౌన్‌ప్లానింగ్ అండ్ బిల్డింగ్ ఓవర్‌సీర్ పోస్టులకు ఆగస్టు 18వ తేదీన నిర్వహించనున్న రాత పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లు విడుదల చేసినట్లు ఏపీపీఎస్సీ ప్రకటించింది. ఆగస్టు18న ఈ పరీక్ష ఉదయం, మధ్యాహ్నం జరుగుతుంది. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కమిషన్ కార్యదర్శి ప్రదీప్ కుమార్ వివరించారు.

తిరుమలలో పూర్ణపు ప్రీతి దురా తరంగా పూరుద్ధరించండి

జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లంకి శెట్టి బాలాజీ నేడు ఇక్కిడ విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో నూతన టి టి డి బోర్డు అధ్యక్షుడు గా నియమితులైన భూమన కరుణాకరరెడ్డి ని కోరారు.

మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ఈ పదవి మీకు రావటం సాధారణ విషయమే అయినప్పటికీ, మీరు క్రిష్టియన్ అనే వివాదం చెలరేగటం దురదృష్ట కరమని, సాక్షాత్తు శ్రీవారి సేవలో ఇలా వివాదం రావటం భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నాయాన్నారు.ఈ విషయంలో మీ ఆత్మసాక్షిగా నిర్ణయం తీసుకుని అసలు వాస్తవాన్ని వెల్లడించాలని బాలాజీ కోరారు. మీ ఎన్నికల నామినేషన్ పత్రంలో మీరు మతం గురించి రాసిన విషయాన్ని బహిరంగము చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు.మీరు హిందు అనేది నిజమైతే ప్రమాణ స్వీకారం రోజు అనవాయితీ పద్ధతిలో పధవి స్వీకారం చేసిన పుదుట మీరు అన్య మతస్తుడనే ఆరోపణ తప్పని తేలుతుందన్నారు. ఈ విషయంలో ప్రమాణ స్వీకారం చేసే లోపే వాస్తవాలు వెల్లడించి, అనవాయితీ ప్రకారం ప్రమాణం చేస్తే భక్తులు అందరిలో వున్న అనుమానం తొలగిపోతుందని బాలాజీ ఆ ప్రకటనలో కరుణాకర రెడ్డిని కోరారు.

అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నమెంట్

నమవేశంలో టాటా స్టీల్ మాస్కిటెరింగ్ - టూర్ విభాగం, హెడ్, వికాస్ సింగ్, కోశాధికారి పి.రామకృష్ణ రావు, సభ్యులు పి ఏ ఎల్ ఎన్ రాజు, టి.కే.రాజు, ఎస్ పీ హెచ్ రాజేంద్ర, డి.టి రాజు, జి.విజయ్ కుమార్, డి. కృష్ణ ప్రసాద్, పాల్గొన్నారు.

గొడవలకు దారితీసిన చంద్రబాబు వ్యాఖ్యలు

జరిపిన తర్వాత పూర్తి వివరాలు అందజేస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ గొడవలో సామాన్యులతో పాటు పోలీసులకు కూడా గాయాలయ్యాయని పర్యిషన్ తీసుకున్న రూట్‌లో కాకుండా సడన్ గా వేరే రూట్ కు వచ్చి పక్కా స్కెచ్ తోనే ఇలా చేయడంతో అనేకమంది గాయాలపాలవ్వాల్సి వచ్చిందని ఎస్పీ స్పష్టం చేశారు.

సంధ్య ఆత్మహత్య కేసులో ట్విస్ట్

అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌గా కుటుంబంగా స్థానికులు చెబుతున్నారు. కాగా, పది నెలల క్రితమే వీరంతా విశాఖకు వచ్చారు. ఇంతలోనే ఇంత ఘోరం జరగడంతో అక్కడున్నవారంతా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

ఇక, వీరి మృతిపై సమాచారం అందుకున్న విశాఖ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను సంపు నుంచి బయటకు తీశారు. అయితే వీరంతా ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అనంతరం, వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

అర్హతే కొలిమి ప్రతి ఒక్కరు ఓటరుగా నిమోదు చేయించుకోవాలి

ఓటరు వివరాలు, దోర నెంబరు సరిగా ఉన్నది, లేనిది ఓటరు బి ఎల్ ఓలను అడిగి తెలుసుకోవాలన్నారు . బి.ఎల్.ఓ దోరు టు దోరు సర్వే పై స్థానికంగా అపార్ట్ మెంట్ లలో నివాసం ఉంటున్న ఓటర్లను కలిసి వివరాలను అడిగి తెలుసుకోవాలని అన్నారు. అదే విదంగా పాత వారి వివరాలు, కొత్తగా చేరిన వారి నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటు అనేది భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని, కుటుంబంలో ఎవరైనా 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ భాద్యతగా తమ ఓటు నమోదు చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ పట్టం ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్, మహారాణిపేట తాహసీల్దార్ టి.ఆనంద్ కుమార్, బూత్ లెవెల్ అధికారులతో పాటు బూత్ లెవెల్ ఏజెంట్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారం

గురువారం 10-08-2023

హిందూ ధర్మం-వర్ణాలు

హిందూ ధర్మం జ్ఞానం మీద ఆధారపడి నడిచింది. జన్మం మీద కాదు.

(వజ్రసూచికోపనిషత్తు ప్రకారం)

1. బ్రుష్యశృంగుడు: జింకలు పట్టుకునే జాతులకు పుట్టినవాడు.

2. కౌశికుడు : గడ్డి కోసుకునే జాతికి చెందినవాడు.

3. జంబూక మహర్షి : నక్కలు పట్టుకునే జాతివారు

4. వాల్మీకి : ఓ కిరాతకుల జాతికి చెందిన వారు. ఇతను రచించిన రామాయణం హిందువులకు పరమ పవిత్రమైన గ్రంథం. ఈయన్ని ఆదికవిని చేసి పూజిస్తారు.

5. వ్యాసుడు: ఓ చేపలుపట్టే బెస్తజాతికి చెందినవారు. హిందువులకు పరమపవిత్రమైన వేదములు ఈయన చేత విభజన చేయబడ్డవే. అందుకే ఇతణ్ణి వేదవ్యాసుడు అని పూజిస్తారు.

6. గౌతముడు: కుందేళ్ల పద్జాతికి చెందినవాడు.

7. వశిష్ఠుడు : ఓ వేశ్యకు పుట్టినవాడు. కనీసం తండ్రి ఎవరో కూడా తెలియదు. ఇతని భార్య మాదిగ స్త్రీ అయిన అరుంధతీదేవి. ఈరోజుకు కూడా నూతన దంపతులచేత అరుంధతీవశిష్ఠులకు నమస్కారం చేసే సాంప్రదాయాన్ని పాటిస్తున్నారు. ప్రతి పూజలోనూ హిందువులచేత అరుంధతీవశిష్ఠాభ్యాం నమః అని పూజలందుకుంటున్నారు.

పీఠి కుమారుడు శక్తి. ఇతని భార్య ఓ మాదిగ వనిత, ఛండాలాంగని. వీరికుమారుడే పరాశరుడు. ఇతను ఓ బెస్త వనితైన మత్స్యగంధిని వివాహమాడి వ్యాసుణ్ణి కన్నారు.

8. అగస్త్యుడు : మట్టి కుండలో పుట్టినవాడు.

9. మతంగ మహర్షి: ఒక మాదిగవాని కుమారుడు. బ్రాహ్మణుడయ్యాడు. ఇతని కూతురే మాతంగకన్య. ఓ శక్తి దేవత. కాళిదాసుతో సహా ఎందరో మహానుభావులు ఈ మతను ఉపాసించారు. ఉపాసిస్తూ ఉన్నారు. ఈమే శ్యామలాదేవి.

మరికొన్ని-

1.ఐతరేయ మహర్షి : ఒక దన్యుడి మరియు కిరాతకుడి కుమారుడు. అంటే నేటి లెక్కల ప్రకారం SC or ST. జన్మత: బ్రాహ్మణుడు కాదు. కానీ అత్యున్నతమైన బ్రాహ్మణుడు అయ్యాడు. అతను ప్రాసినవే ఐతరేయ బ్రాహ్మణుడు మరియు ఐతరేయోపనిషత్తు. ఐతరేయ బ్రాహ్మణం చాలా కష్టమైనది. ఇది ఋగ్వేదాన్ని అర్థం చేసుకోవడానికి ఉపయోగిస్తారు.

2.ఐలుష ఋషి: ఒక దాసీ కుమారుడు. అతను ఋగ్వేదంమీద పరిశోధన చేసి చాలా విషయాలు కనిపెట్టాడు. అతన్ని ఋషులందరూ ఆహ్వానించి తమకు ఆచార్యుణ్ణి చేసుకున్నారు

3. సత్యకామ జాబాల మహర్షి : ఒక వేశ్య కుమారుడు. తండ్రి పేరే కాదు, కనీసం తండ్రి ఎవరో కూడా తెలియదు. కానీ జ్ఞానం చేత బ్రాహ్మణుడు అయ్యాడు.

ఉన్నత వంశాలలో పుట్టినవారిని కూడా వారిధర్మం నిర్వర్తించకపోతే వారిని నిర్మొహమాటంగా బహిష్కరించారు. వారిలో కొందరు

1. భూదేవి కుమారుడు: క్షత్రియుడైన నరకుడు రాక్షసుడైనాడు.

2. బ్రహ్మవంశజులైన హిరణ్యాక్షుడు, హిరణ్యకశిపుడు, రావణుడు బ్రాహ్మణులైనా రాక్షసులయ్యారు.

3. రఘువంశ మూలపురుషుడైన రఘుమహారాజు కుమారులలో ఒకడు అయిన ప్రవిద్ధుడు రాక్షసుడైనాడు.

4. త్రిశంకుడు క్షత్రియుడు. కానీ చండాలుడు అయ్యాడు.

5. విశ్వామిత్రుడు క్షత్రియుడు బ్రాహ్మణుడైనాడు. వీరి వంశస్థులే కౌశిక గోత్ర బ్రాహ్మణులయ్యారు. విశ్వామిత్రుని కుమారులు కొందరు భూద్రులయ్యారు.

6. నవ బ్రహ్మలలో ఒకడైన దక్ష ప్రజాపతి కుమారుడు పృషధుడు. బ్రహ్మ జ్ఞానం లేని కారణాన భూద్రుడిగా మారిపోయాడు.

7. నేదిష్ఠుడు అనే మహారాజు కుమారుడు నాభుడు. ఇతనికి క్షాత్ర జ్ఞానం లేని కారణాన, వర్తక జ్ఞానం కారణాన వైశ్యుడిగా మారవలసి వచ్చింది.

8. క్షత్రియులైన రథీతరుడు, అగ్నివేశ్యుడు, హరితుడు బ్రహ్మ జ్ఞానం వలన బ్రాహ్మణులైనారు. హరితుని పేరుమీదే ఇతని వంశ బ్రాహ్మణులకు హరితస గోత్రం వచ్చింది.

9. శౌనక మహర్షి కుమారులు నాలుగు వర్ణాలకు చెందినవారుగా మారారు.

10. అలాగే గృత్సమదుడు, వీతవ్యుడు, వృత్సమతిల కుమారులు కూడా నాలుగు వర్ణాలకు చెందినవారు అయ్యారు.

తెలియని విషయాలు తెలుసుకునే అదృష్టాన్ని అందరికీ అందించటంలో సహాయపడండి.

ఇదే మన సనాతన ధర్మం యొక్క గొప్పతనం.

CHANGE OF NAME

I. undersigned YALAKALA VARALAKSHMI (old Name) w/o Donthala Upendra R/O 1-56/90/6 Dharmapuri colony Road, Bindranagar, Madhurawada vsp: 530048 am changing my name. YALAKALA VARALAKSHMI (old Name) to DONTHALA VARALAKSHM (New Name) shall hence forth lam Being called as DONTHALA VARALAKSHM (New name) for all purposes.

మూ రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చండి: కేరళ అసెంబ్లీ తీర్మానం

తమ రాష్ట్ర పేరును అధికారికంగా 'కేరళం'గా మార్చాలని కేంద్రాన్ని కోరుతూ బుధవారం కేరళ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చబడిన అన్ని భాషల్లోనూ రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చాలని కేంద్రాన్ని కోరుతూ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష యూడీఎఫ్ ఆమోదించింది. ఇందులో ఎలాంటి సవరణలు సూచించలేదు. అనంతరం స్పీకర్ శ్యామ్‌సీర్ ఈ తీర్మానాన్ని అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు ప్రకటించారు.

తీర్మానాన్ని సమర్పిస్తూ రాష్ట్రాన్ని మలయాళంలో 'కేరళం' అని పిలిచేవారని, ఇతర భాషల్లో ఇప్పటికీ కేరళ అంటున్నారని ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. మలయాళం మాట్లాడే వారి కోసం ఏక్యకేరళను ఏర్పాటు చేయాల్సిన అవసరం జాతీయ స్వాతంత్ర్య పోరాట కాలం నుంచి బలంగా ఉందన్నారు. రాష్ట్రం పేరును పూర్వం నుండే మలయాళంలో కేరళ అని పిలిచేవారని, కానీ ఇతర భాషల్లో కేరళ అంటున్నారన్నారు. రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్ లో తమ రాష్ట్రం పేరును కేరళ అని రాశారని, దీనిని కేరళంగా సవరించాలన్నారు.

వధూవరులకు ఆర్థిక చేయూత

పాడేరు, (విశాఖ సమాచారం): వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫాతో వధూవరులకు ఆర్థిక లబ్ధి చేకూరిందని, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. వైఎస్ఆర్ కళ్యాణ మస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా మూడవ విడత నిధుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆడిపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. జిల్లాస్థాయి కార్యక్రమం కలెక్టరేట్ పీడీయో సమావేశ మందిరంలో బుధవారం జరిగింది.

వైఎస్ఆర్ కల్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా క్రింద జిల్లాలో 438 మంది లబ్ధిదారులకు రూ.4,37,45,000/- నమూనా చెక్కును వధువువరులకు కలెక్టర్ అందజేశారు. ఆర్థిక లబ్ధిని లబ్ధిదారుల తల్లుల ఖాతాలో జమ చేయ నున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను నివారించడం, పిల్లల చదువు లను ప్రోత్సహించడం, పేద కుటుంబాలకు చెందిన వధువుల తల్లిదండ్రులను ఆర్థికంగా ఆదుకోవడమే ఈ పథకం ఉద్దేశమన్నారు.

ఏప్రిల్ - జూన్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న రాష్ట్రంలోని అర్హులైన 18,883 మంది లబ్ధిదారులకు "వైఎస్ఆర్ కళ్యాణమస్తు", "వైఎస్ఆర్ షాదీ తోఫా" క్రింద రూ. 141.55 కోట్ల ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. అందులో భాగంగా జిల్లాలో రూ.4.37 కోట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ పథకం క్రింద పేద కుటుంబాలకు చెందిన ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక చేయూత అందజేయడం జరిగిందని తెలిపారు. ఇందులో 373 ఎస్టి, 22ఎస్సి, 38 బిసి, ముగ్గురు దివ్యాంగ, ఇద్దరు మైనారిటీ లబ్ధిదారులు లబ్ధి పొందారని వివరించారు.

ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎ. మురళి, తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టీయుకె దత్తత గ్రామాల్లో 'నా మట్టి - నా దేశం'

కాకినాడ, (విశాఖ సమాచారం): జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ సెల్, యుఐజెఇ ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్-2 & యూనిట్-3ల ఆధ్వర్యంలో "నా మట్టి-నా దేశం" కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ సెల్ దత్తత గ్రామాలైన తిమ్మాపురం, అచ్చంపేట మరియు ఉండూరు గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా ఈ గ్రామాలకు సంబంధించిన మాజీ సైనికులను గుర్తించి వారిని జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్ మరియు ఆయా గ్రామాల సర్పంచ్‌లు సన్మానించారు.

ఈ సందర్భంగా జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ మొక్కలను నాటడం ద్వారా పచ్చదనం మరింత పెంపొందుతుందన్నారు. మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతలను చేపట్టాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు.

అనంతరం తిమ్మాపురం గ్రామ సర్పంచ్ జెజవాడ వీర వెంకట సత్యనారాయణ, అచ్చంపేట గ్రామ సొసైటీ ప్రెసిడెంట్ వీరంరెడ్డి వీరయ్య, ఉండూరు గ్రామ సర్పంచ్ సత్యాది ధనలక్ష్మి, ఆయా గ్రామాల నాయకులు, పంచాయతీ కార్యదర్శులు మొక్కలు నాటడం ద్వారా కలిగే ఉపయోగాలను, వాటి ప్రాముఖ్యతను వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం ఆఫీసర్ కె.రమణాజి, ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్ ఎంవిఎస్ఎస్వి.కిరణ్మయి, ఎన్ఎస్ఎస్ యూనిట్-3 ప్రోగ్రాం ఆఫీసర్ డా.పి.పీరలక్ష్మి, 50మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఆయా గ్రామాల నాయకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియుకెలో ఆదివాసి దినోత్సవ వేడుకలు

కాకినాడ, (విశాఖ సమాచారం): జెఎన్‌టియుకె కాకినాడ ప్రాంగణంలో బుధవారం సాయంత్రం ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారు ముఖ్య అతిథిగా విచ్చేసి డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఆదివాసీ దినోత్సవ పు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానికి జెఎన్‌టియుకె ఎస్ఏ, ఎస్టి సెల్ లైజన్ ఆఫీసర్ ఎం.కుమార స్వామి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారు మాట్లాడుతూ 1982వ సంవత్సరంలో జెనీవా కేంద్రంగా యునైటెడ్ నేషన్స్ వర్కింగ్ గ్రూప్ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రకటించడం జరిగిందని, ఈ ఏడాది "ఆదివాసీ యువతే ప్రతినిధులుగా స్వీయ నిర్ణయాలతో మార్పు కోసం" అనే ఇతివృత్తాన్ని ప్రకటించడం జరిగింద న్నారు. ఆదివాసీ యువత తమ పూర్వీకుల ఆచార వ్యవహారాలకు వారధులుగా ఉండడమే ఈ ఏడాది నినాదం అని పేర్కొన్నారు. ఆదివాసీల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలను అమలు చేస్తున్నాయన్నారు. గిరిజనులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన గిరిజన జిల్లాల వలస గిరిజనులు మరియు ఆదివాసీ యువతకు మరిన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు మరింత చేరువ అవుతాయన్నారు.

రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వర రావులు ఆదివాసీ దినోత్స వం యొక్క అవిర్భావం, నేటి పరిస్థితు లు, వారు ఐక్యంగా ఉండాల్సిన అవసరం గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర గిరిజనాభివృద్ధే అధికారుల లక్ష్యం : కలెక్టర్

పాడేరు, (విశాఖ సమాచారం): సమగ్ర గిరిజనాభివృద్ధి అధికారుల లక్ష్యం కావాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. నేను సైతం జై ఆదివాసి అంటూ ఆయన ప్రసంగాన్ని ప్రారంభించారు. గిరిజనుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. బుధవారం స్థానిక ప్రైవేటు కళ్యాణ మండపంలో పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్య లక్ష్మి అధ్యక్షతన జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది కొత్త జిల్లా ఏర్పడిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల అమలు చేస్తూ గిరిజనాభివృద్ధికి పటిష్టమైన చర్యలు చేపడుతున్నామన్నారు. ఆదివాసీలు భూమిపై, అడవిపై ఆధారపడి జీవిస్తారని చెప్పారు. గిరిజన భూములను, గిరిజన హక్కులను, చట్టాలని కాపాడతామని చెప్పారు. విద్య, వైద్యం, వ్యవసాయం, తాగునీటి సదుపాయాలు, రహదారుల నిర్మాణాలకు సానుకూల దృక్పథంతో పని చేయడం జరుగుతోందన్నారు. గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. అవినీతి నిర్మూలిస్తే మరింత వేగంగా అభివృద్ధి చెందవచ్చునని. గిరిజన ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని అన్నారు. 50 రోజుల్లో సమగ్ర గిరి జనాభివృద్ధికి చర్యలు చేపడుతున్నామన్నారు. పిలిటిజలు వెనుకబడి ఉన్నారని, పిలిటిజలను అభివృ ద్ధి చెందడానికి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

ప్రపంచానికి ఆదివాసీలే ఆక్సిజన్

సభాధ్యక్షురాలు పాడేరు ఎం ఎల్ కొట్టు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గిరిజనుల ఆచార సాంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు భిన్నంగా ఉంటాయన్నారు. అడ వులును సంరక్షించడం ద్వారా ప్రపంచానికి ఆదివాసీలు ఆక్సిజన్ అందిస్తున్నారని అన్నారు. ప్రపంచంలోని 90 దేశాలలో. 37 కోట్ల ఆదివాసీలున్నారని చెప్పారు. ఆదివాసీ ఆచార సాంప్రదాయాలు కనుమరుగుకాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందన్నారు. స్వాతంత్ర్య పోరాటం ఆదివాసీలు అద్భుతమైన పాత్ర పోషించారని కొనియాడారు. పోడు వ్యవసాయం చేస్తున్న గిరి జనులపై బ్రిటిష్ర హింస కొండపై అల్లూరి సీతారామరాజు, గాం మల్లుదొర, గాం ఘంటం దొర పోరాటం వేసారని చెప్పారు. బిర్సా ముండా, అల్లూరి

సీతారామరాజు, కొమరంభీమ్, గాంమల్లుదొర, గొంగంటందొర,మల్లికామయ్య, పండుపడాల్ పోరాట స్ఫూర్తిని మనం స్మరించుకోవాలన్నారు. వారి ఆశయ సాధనకోసం నిరంతరం కృషి చేయాలన్నారు. విద్య, వైద్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. రూ. 500 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. ప్రతీ పార్లమెంటు నియోజక వర్గాల్లో నైపుణ్యాభివృద్ధి సంస్థలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. ఐటిడి ఏపి ఓ అఖిషేక్ ఆదివాసీ దినోత్సవం రోజున ప్రభుత్వం తిరుపుని శ్రీమోద కొండమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి సూతన పరవడికి శ్రీకారం చుట్టారని. పేర్కొన్నారు.

ఐటిడిఏ పిఓ వి. అఖిషేక్ మాట్లాడుతూ. ప్రభుత్వం ఆదేశాల మేరకు 2021లో మిషన్ కనెక్ట్ ఏర్పాటు చేసి ప్రభుత్వానికి నివేధించడం జరిగిందన్నారు. ఐటిడిఏ పరిధిలో రూ.250 కోట్లతో రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. పాడేరు నియోజక వర్గంలో రూ.100 కోట్లతో రహదారులు నిర్మిస్తున్నానున్నారు. 1 లక్ష 10 వేల మంది లబ్ధిదారులకు 2.50 ఎకరాల భూములకు అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేసామన్నారు. మరో 2500 మందికి 4500 ఎకరాలకు త్వరలో పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. ఏజెన్సీలో పర్యాటక పరిశ్రమను అభివృద్ధి చేస్తున్నామన్నారు. పద్మాపురం గార్డెన్‌లో పర్యాటకులకు గిరిటేజ్ క్యాంటీన్ ఏర్పాటు చేసి గిరి జన వంటకాలను పర్యాటకులకు పరిచయం చేస్తామన్నారు. రూ.2500 కోట్లతో రెండువందల కిలోమీటర్ల జాతీయ రహదారి నిర్మాణానికి భూ సేకరణ చేయడం జరిగిందన్నారు. రూ.250 కోట్లతో పాడేరు నుండి హుకుంపేట వరకు రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. రెండు నెలల్లో 16 వేల ఎకరాల్లో కాఫీ తోటలు వేసి లక్ష ఎకరాలు లక్ష్యానికి చేరుకుంటామన్నారు. రూ. 2 కోట్లతో 35 అంగన్వాడీ భవనాలను ఈనెలాఖరు నాటికి పూర్తి చేస్తామన్నారు. 690 మంది భాషా వాలంటీర్లను కొనసాగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అన్నారు.

ట్రైకార్ వైర్మన్ శతక బుల్లి బాబు మాట్లాడుతూ ఆదివాసీ దినోత్సవం రోజున ఏజెన్సీలో పని చేస్తున్న ఉద్యోగులకు సెలవు ప్రకటించాలని కోరారు. గిరిజన అస్థిత్వం, ఉనికి కోసం ఎందరో గిరిజన నేతలు ప్రాణ త్యాగం చేసారని అన్నారు. గిరిజన హక్కులు, చట్టాలపై అవగాహన ఉండాలని చెప్పారు. భావి తరాలకు గిరిజన వారసత్వ సంపదను అందించాలని అన్నారు.

ఉపకరణాలు పంపిణీ

సిసిడిపి నిధులు రూ. 2.24 కోట్ల విలువైన పవర్ వీడర్లు ఒక్కొక్క యూనిట్ ఖరీదు రూ.1 లక్ష 17,300 విలువైన పవర్ వీడర్లను రూ. లక్ష రూపాయలు రాయితీపై 224 పవర్ వీడర్లను మంజూరు చేసారు. 85 మంది గిరిజన రైతులకు ముందుగా పంపిణీ చేసారు. రూ.65 వేల విలువైన 10 పసుపు బాయిలర్లు, రూ.75 వేలు విలువైన పసుపు శుద్ధి యంత్రాలు లబ్ధిదారులకు పూర్తి రాయితీపై అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేసారు.

స్వాతంత్ర్య సమర యోధుల వారసులను ఘనంగా సత్కరించారు. తగ్గి వీరయ్య మనమరాలు సాగిన లింగమ్మ, మల్లి కామయ్య మనమడు మల్లి సుధాకర్, 15 ఎకరాల భూమిని దానం చేసిన కోలా పుట్టు మాజీ సర్పంచ్ వంతాల రామస్వామిని, మామిడి చంద్రరావు, పాంగి చేసు, గొల్లూరి మంగ్నన్నలను శాలువాలు కప్పి సన్మానించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ముందుగా ప్రజ్వలన చేసి, తుదుం కొట్టి ఆదివాసీ దినోత్సవాన్ని ప్రారంభించారు.

ఈ సమవేశంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి. ఎస్. ప్రభాకరరావు, ఎం. వేంకటేశ్వరరావు, ఎ.ఎం.మెడికల్ కౌన్సిల్ సభ్యులు: సమర్ల నరసింగరావు, పాడేరు ఎంపిపి ఎస్. రత్నకుమారి, పాడేరు సర్పంచ్ కె. ఉషారాణి, ఎస్టి కమీషన్ సభ్యులు టి. లిల్లీ, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి. వి. ఆర్. ఎం. రాజు, జిల్లా, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జుమల్ బాషా, డి. ఎల్.పి.ఓ. పి. ఎస్. కుమార్ ఉపాధ్యాయులు శ్రీనివాస పడాల్ ,పి. డి. సింహవలం ఇది నరులు పాల్గొన్నారు.

దోమలు, కీటకాలను తిప్పికొట్టే మొక్కలు

దోమలను తరిమికొట్టేందుకు రసాయనాలతో కూడిన ఉత్పత్తులను ఆశ్రయించాల్సిన అవసరం లేదు. కొన్ని మొక్కలను ఇంట్లో కూడా పెంచుకోవచ్చు. మొక్క యొక్క వాసన దోమలను తిప్పికొడుతుంది మరియు దోమల బెడద నుండి మనలను కాపాడుతుంది. దానికి ఏ మొక్కలను పెంచాలో తెలుసుకుందాం.

తులసి దోమలను, ఈగలను తరిమికొడుతుంది. దీనిని ఎండ ప్రదేశాలలో పెంచవచ్చు.

క్యాట్‌మింట్ మొక్క ఇతర మొక్కల కంటే 10 రెట్లు ఎక్కువగా దోమలను తిప్పికొడుతుంది.

దోమలు మనకు ఇబ్బంది కలిగించడమే కాకుండా అనేక వ్యాధులను కూడా వ్యాప్తి చేస్తాయి. మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలను వ్యాప్తి చేస్తాయి. ముఖ్యంగా వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువగా ఉంటుంది. దోమలను తరిమికొట్టేందుకు మనం చాలా రసాయనాలు ఉపయోగిస్తాం. ఈ రసాయనాలు మనకు అలర్జీని కలిగిస్తాయి. ఇది ఆస్తమా వంటి రోగులకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని కలిగిస్తుంది.

దోమలను తరిమికొట్టడానికి సాధారణంగా మస్కిటో కాయల్స్, వేపనూనెల్లు, దోమల నివారణ స్ప్రేలు మరియు క్రీములు ఉపయోగిస్తారు. కానీ ఇందులోని రసాయనాలు చర్మంపై చికాకు, ఎరుపు లేదా అలర్జీ వంటి సమస్యలను కలిగిస్తాయి. కాబట్టి దీనికి బదులుగా మీరు ఇంట్లో సుగంధ మొక్కలను ఉంచుకోవచ్చు. కొన్ని మొక్కలు దోమల నివారణ గుణాలను కలిగి ఉంటాయి.

దోమలను తరిమికొట్టే మొక్కలు:

సిట్రోనెల్లా గడ్డి: సిట్రోనెల్లా గడ్డిని దోమలను తరిమికొట్టడానికి ఉపయోగి స్తారు. ఈ లెమన్‌గ్రాస్‌కు ప్రత్యేకమైన సువాసన ఉంటుంది. ఇది తోటలో లేదా ఇంట్లో పెంచవచ్చు. ఇది దోమలను తరిమికొట్టడానికి ఉపయోగిస్తారు.

తులసి: తులసికి ప్రత్యేకమైన సువాసన ఉంటుంది. తులసి దోమలు, ఈగలు వంటి కీటకాలను తరిమికొడుతుంది. సూర్యరశ్మి ఎక్కువగా ఉండే ప్రదేశాలలో దీనిని పెంచవచ్చు. దోమ కాటు నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి మీరు దాని ఆకులను మీ చర్మంపై రుద్దవచ్చు.

బంతి పువ్వు: బంతి పువ్వు యొక్క సువాసన కూడా దోమల వికర్షక లక్షణాలను కలిగి ఉంటుంది. కాబట్టి ఈ మేరిగోల్డ్ మొక్కను కిటికీ దగ్గర లేదా దోమలు ప్రవేశించే ప్రదేశాల దగ్గర ఉంచవచ్చు. ఇది దోమలను తరిమికొడుతుంది. ఈ మొక్కలను కుండీల్లో పెంచడం వల్ల డాబా ఇళ్లలో కూడా పెంచుకోవచ్చు.

రోజ్మేరీ: రోజ్మేరీ ఒక గొప్ప హెర్బ్ మాత్రమే కాదు, అద్భుత మైన దోమల వికర్షకంగా కూడా పనిచేస్తుంది. మీరు దీన్ని ఇంట్లో పెంచుకుంటే, దాని వాసన దోమలను తరిమికొడు తుంది. ఈ వాసనకు క్రిములు కూడా ఆకర్షితుడవవు.

పుదీనా: పుదీనా సహజ దోమల నివారిణిగా పనిచేస్తుంది. కాబట్టి పుదీనా ఆకులను చూర్ణం చేసి చర్మానికి రాసుకుంటే దోమలను తరిమికొట్టవచ్చు. పుదీనా సువాసనకు దోమలు ఆకర్షించబడవు. పంటగదిలో ఒక చిన్న ప్లాస్టిక్ కుండలో ఒక పుదీనా మొక్కను నాటవచ్చు మరియు ఎండ కిటికీ దగ్గర ఉంచవచ్చు. పుదీనా వాసనతో చిన్న దోమలను కూడా నివారించవచ్చు.

మేరిగోల్డ్ పువ్వు

నెపెటా ఫ్లాంట్: మొక్కలో బూడిద-ఆకుపచ్చ ఆకులు మరియు నెపెటలాక్టోన్ ముఖ్యమైన నూనె ఉన్నాయి. ఈ నూనె యొక్క సువాసన దోమలను తరిమికొట్టడానికి ఉపయోగిస్తారు. ఇది ఉపశమన మరియు ఆకలి ఉద్దీపనగా ఉపయోగించబడుతుంది.

జెరేనియం మొక్క: జెరేనియం మొక్క నిమ్మకాయ వాసన కలిగి ఉంటుంది. దీని సిట్రస్ సువాసన సహజంగా దోమలను తిప్పికొట్టడానికి సహాయపడుతుంది. జెరేనియంలో యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కూడా ఉన్నాయి.

క్యాట్‌మింట్ ప్లాంట్: ఇది ఇతర మొక్కల కంటే 10 రెట్లు ఎక్కువగా దోమలను తిప్పికొడుతుంది. ఈ క్యాట్‌మింట్ మొక్క దోమలకు వ్యతిరేకంగా పనిచేస్తుంది.

లిల్లియం మొక్క: లిల్లియం మొక్క యొక్క ఆల్చెర్తు వాసన దోమలతో సహా అనేక తోట తెగుళ్ళను తిప్పికొట్టడానికి ఉపయోగించబడుతుంది. కాబట్టి మీరు ఈ మొక్కను పెంచుకోవచ్చు.

వీ పామ్ ప్లాంట్: ఈ మొక్క దోమలు మరియు ఇతర కీటకాలను తిప్పికొట్టడానికి కూడా ఉపయోగి స్తారు. మీరు ఈ మొక్కను ఇంట్లో పెంచుకోవచ్చు మరియు దాని నుండి ప్రయోజనం పొందవచ్చు.

వెల్లుల్లి మొక్క: వెల్లుల్లి యొక్క బలమైన వాసన దోమలను తిప్పికొడుతుంది. ఈ వెల్లుల్లి రసాన్ని చర్మంపై తేలికగా రుద్దడం వల్ల దోమలు రాకుండా నిరోధించవచ్చు.

టీ తో ఒత్తిడి వల్ల కలిగే తలనొప్పికి ఉపశమనం

నేటి కాలంలో తలనొప్పి సమస్య సర్వసాధారణమైపోయింది. చిన్నపిల్లలైనా, వృద్ధులైనా, వాతావరణం మారడం వల్లనో, అతిగా టీవీ లేదా ఫోన్ చూడడం వల్లనో లేదా ఇతర కారణాల వల్లనో అందరికీ తలనొప్పి మొదలవుతుంది. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఎదుర్కొనే తలనొప్పికి ఒత్తిడి కూడా ఒక ప్రధాన కారణం.

మీ ఆరోగ్యానికి హాని కలిగించే తరచుగా తలనొప్పి కారణంగా చాలా మంది నొప్పి నివారణ మందులు తినడం ప్రారంభిస్తారు. అటువంటి పరిస్థితిలో, మీరు కొన్ని ఇంటి నివారణల సహాయంతో తలనొప్పి నుండి ఉపశమనం పొందవచ్చు. ఈ రోజు మేము మీ కోసం అటువంటి హెర్బల్ టీని తీసుకువచ్చాము, ఇది తాగడం వల్ల తలనొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. మీరు మీ ఆహారంలో ఈ హెర్బల్ టీలను కూడా చేర్చుకోవచ్చు, ఇది మీకు తలనొప్పి నుండి ఉపశమనం కలిగించడమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

తలనొప్పికి సహజమైన టీ

1. లావెండర్ టీ:

లావెండర్ టీలో ప్రశాంతత మరియు విశ్రాంతి గుణాలు ఉన్నాయి, ఇది తలనొప్పి నుండి ఉపశమనం పొందడంలో ప్రయోజనకరంగా ఉంటుంది. లావెండర్ టీ మీ ఒత్తిడిని తగ్గించడం ద్వారా బాగా నిద్ర పోవడానికి సహాయపడుతుంది.

2. తులసి టీ:

తలనొప్పి నుండి ఉపశమనం పొందడానికి తులసి టీ మీకు ఉత్తమ ఎంపిక అని నిరూపించవచ్చు. తులసిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు కండరాల సడలింపు ప్రభావాలు ఉన్నాయి, ఇవి తలనొప్పిని తగ్గించడంలో పని చేస్తాయి.

3. పుదీనా టీ:

పిప్పరమింట్ టీ తలనొప్పికి ఆయుర్వేద నివారణ. పుదీనాలో ఉండే లక్షణాలు మీ ఒత్తిడి స్థాయిని తగ్గించడంలో సహాయప డతాయి. అటువంటి పరిస్థితిలో, మీరు ఒత్తిడికి గురైనప్పుడు లేదా తలనొప్పిగా ఉన్నప్పుడు పుదీనా టీని త్రాగవచ్చు.

4. అల్లం టీ:

అల్లం టీ అంటే ఎవరికి ఇష్టం ఉండదు. అల్లం టీ మన అందరి ఇళ్లలో తయారు చేస్తారు. కానీ ఈ అల్లం టీ మీ తలనొప్పి నుండి ఉపశమనం కలిగించడానికి కూడా పని చేస్తుంది. మీకు కూడా తలనొప్పి ఉంటే, పెయిన్ కిల్లర్ తీసుకునే ముందు ఒకసారి అల్లం టీ తాగండి. తలనొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు.

5. చమోమిలే టీ:

చమోమిలే టీ మీ తలనొప్పిని క్షణాల్లో మాయం చేస్తుంది. చమోమిలేలో యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు స్ట్రెస్-రిలీవింగ్ గుణాలు ఉన్నాయి, ఇవి ఒత్తిడి వల్ల వచ్చే తలనొప్పి నుండి ఉపశమనం పొందుతాయి.

కండ్లకలక వచ్చిన వారి కళ్లను చూస్తే మనకూ కండ్లకలక వస్తుందా?



దేశవ్యాప్తంగా కండ్లకలక కేసులు పెరిగిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ కండ్లకలక విజృంభిస్తోంది. వర్షాకాలంలో సాధారణంగానే కండ్లకలక వస్తుంది. అయితే ఈ సంవత్సరం కండ్లకలక కేసులు భారీగా నమోదు అవుతున్నాయి. ఉన్నట్టుండి కళ్లలో మంట, నీరు కారడం, కళ్ల ఎర్రబడటం లాంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. రాత్రి పడుకుని ఉదయం లేచే సరికి కళ్లు ఎర్రగా వాచిపోయి నీరు కారుతూ ఇబ్బంది పెడుతున్నాయి.

కండ్లకలక వచ్చిన వారి కళ్లను చూస్తే మనకూ కండ్లకలక వస్తుందని చాలా మంది అంటారు. ఎర్రబడ్డ కళ్లను, నీళ్లు కారుతున్న కళ్లను చూస్తే కూడా కండ్లకలక వస్తుందని చాలా మంది అనుకుంటారు. నిజంగానే కండ్లకలక వచ్చిన వారి కళ్లను చూస్తే మనకూ కండ్లకలక వస్తుందా?

కండ్లకలక వ్యాప్తి గాలి ద్వారా జరగదని చెబుతున్నారు వైద్యులు. అలాగే కండ్లకలక వచ్చిన వారి కళ్లను చూస్తే కండ్లకలక వస్తుంద న్నది పూర్తిగా అవాస్తవమని అంటున్నా రు వైద్య నిపుణులు. అందులో ఏమాత్రం నిజం లేదని సూచిస్తున్నారు. కండ్లకలక వచ్చిన వారి కన్నీళ్ల ద్వారా మాత్రమే కండ్లకలక వ్యాపిస్తుం దని స్పష్టం చేస్తున్నారు. కళ్లలోకి చూసినంత మాత్రాన కండ్లకలక రాదని అంటున్నారు.

కండ్లకలక అనేది తెలికపాటి కళ్లకు వచ్చే ఇన్ఫెక్షన్. ఏ చికిత్స అవసరం లేకుండానే మన రోగ నిరోధక శక్తిని ఈ ఇన్ఫెక్షన్ ను తగ్గిస్తుంది. కొన్ని రోజుల్లో దానికదే తగ్గిపోతుంది. ఎక్కువ గా కన్నీళ్లు కారడం, కళ్లలో మంట, తీవ్ర అసౌ కర్యం ఉన్నప్పుడు వైద్యులను సంప్రదించా లని చెబుతున్నారు నిపుణులు.

శరీరంలో కళ్లు అత్యంత సున్నితమైన అవ యవం. చిన్న పాటి ధూళి కంట్లో పడ్డా విలవిల్లాడిపోతాం. అందుకే కళ్లను జాగ్రత్తగా చూసుకోవాలని అంటారు. కండ్లకలక వచ్చిన పుడు ఇష్టమొచ్చిన ఐ డ్రాప్స్, హోం రెమిడీస్ లాంటివి ప్రయత్నించకుండా వైద్యు ల వద్దకు వెళ్లడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

పారిజాత ఆకులతో కీళ్ల నొప్పులకు స్వస్తి

కొంచెం దూరం నడవగానే మోకాళ్లలో నొప్పి వస్తోందా? అయితే అది ఆర్థరైటిస్ సమస్య కావొచ్చు. అది తీవ్రం కాకముందే జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ఒక్కసారి కీళ్లనొప్పులు మొదలైతే వస్తూనే ఉంటాయి. అవి రాకుండా జాగ్రత్తవడటం చాలా అవసరం. ఆర్థరైటిస్‌కు వయసుతో సంబంధం లేదు. ఇప్పుడు తినే ఆహార లోపం కారణంగా కూడా యుక్తవయసు వారికి ఆర్థరైటిస్ సమస్య వస్తుంది. ఇందులో రకాలున్నా లక్షణాలు మాత్రం ఒకరకంగానే ఉంటాయి. కీళ్లనొప్పులు, ఎముకల నొప్పులు, ఎక్కువ సేపు నిలబడలేకపో వడం, నడవలేకపోవడం కొందరిలైతే అదు గుతీసి అడుగువేయడం కూడా నరకంగా ఉంటుంది. ఆర్థరైటిస్ సమస్య ఉన్నవారికి మన ఇంట్లోనే ఉన్న పారిజాత ఆకులతో అద్భుతమైన వైద్యం చేయొచ్చు.

పారిజాత వృక్షాన్ని దైవ వృక్షంగా భావిస్తారు. సాధారణంగా కిందపడిన పువ్వులు పూజకు పనికిరావని అంటారు. కానీ పారిజాత వృక్షం నుంచి వచ్చే పువ్వులు కిందపడితేనే పూజకు వాడాలి. దీనివెనుక ఒక పురాణ కథ కూడా ఉంది. ఆ విషయం పక్కన పెడితే కీళ్లనొప్పులను తగ్గించ డంలో పారిజాత ఆకులు ఎంతో ఉపయోగ పడుతాయి.

కీళ్ల నొప్పులకు చెక్

పారిజాత ఆకులు 6-7 తీసుకుని శుభ్రంగా కడిగి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ పేస్ట్ ను ఒక గ్లాస్ నీటిలో కలిపి ఒక గిన్నెలో పోసి అరగ్లాసు అయ్యే వరకూ మరగనివ్వాలి. అలా వచ్చిన కషాయాన్ని రాత్రంతా అలాగే ఉంచి మరుసటి రోజు ఉదయం పరగడుపునే తాగేయాలి. ఇలా నెల రోజులపాటు చేస్తే కీళ్లలో నొప్పులు తగ్గుతాయి. పారిజాత ఆకులలో ఉండే జిగురు కషాయం ద్వారా శరీరంలోకి వెళ్లి మోకాలిలో అరిగిపోయిన కీళ్లపై పనిచేస్తుంది. దీంతో కీళ్ల నొప్పులతో కాస్త ఉపశమనం లభిస్తుంది.

అలాగే కొబ్బరి నూనెలో 5-6 చుక్కల పారిజాత నూనె వేసి కీళ్ల నొప్పులు ఉన్న చోట కాసేపు మర్దనా చేయాలి.ఇలా కొన్ని రోజుల పాటు చేస్తే నొప్పులు తగ్గుముఖం పడతాయి.

సీమ చింతకాయలు కనిపిస్తే వెంటనే తినండి!

మనకు కొన్ని రకాల పండ్లు, కూరగాయలు కాలాల అనుగుణంగా లభ్యమవుతూ ఉంటాయి. అలా సీజనల్‌గా దొరికే వాటిని తినడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యలు దరిచేరకుండా ఉంటాయి. కాలానుగుణంగా లభించే వాటిలో సీమ చింతకాయలు కూడా ఒకటి. ఒకప్పుడు పల్లెటూర్లలో ఎక్కువగా లభించే సీమ చింతకాయలు ఇప్పుడు పట్టణాల్లోనూ పండ్ల మార్కెట్లు, అక్కడక్కడా రోడ్డు బండ్లపై అమ్ముకానికి కనిపిస్తున్నాయి. అలా మీకు కూడా ఇవి గనుక కనిపిస్తే అస్సలు మిస్ చేయకుండా తినండి. తీపి, వగరు రుచిని కలిగి ఉండే ఈ సీమ చింతకాయలను తినడం వల్ల ఆరోగ్యకరమైన లాభాలు చాలా ఉన్నాయి.

సీమ చింతకాయలు రుచికి తీపి, వగరుగా ఉంటాయి. చాలామంది వీటిని ఇష్టంగా తింటారు. సీమ చింతకాయలను జింగిలం జేజిక అని కూడా పిలుస్తారు.

మధ్య వేసవి కాలం నుంచి వర్షాకాలం ముగిసేవరకూ లభించే ఈ కాయల్లో పీచు పదార్థం, ప్రొటీన్లు ఎక్కువగా కొవ్వులు తక్కువగా ఉంటాయి.

సీమ చింతకాయల్లో విటమిన్లు B1, B6, A, C కూడా ఉంటాయి. విటమిన్ C శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. రక్తాన్ని కూడా శుద్ధి చేస్తాయి.

సీమ చింతకాయలు తినడం వల్ల శరీరానికి అవసరమయ్యే ప్రొటీన్లు అందుతాయి. అలాగే పీటిలో ఉండే ఫైబర్ జీర్ణశక్తిని మెరుగుపరుస్తాయి.

సీజనల్‌గా లభించే సీమ చింతకాయలను తినడం వల్ల ఎముకలు దృఢంగా ఉంటాయి. ఎక్కువసేపు నమిలి తింటూ కాబట్టి దంతాలు కూడా శుభ్రపడతాయి.

గర్భిణీ స్త్రీలు, బాలింతలకు సీమ చింతకాయలు సరైన పోషకాహారం. గర్భిణీ స్త్రీలలో మలబద్ధకం సమస్యను తగ్గిస్తాయి.

సీమ చింతకాయలు తినడం వల్ల నాడీమండల వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. రక్తనాళాలు కూడా చక్కగా పనిచేస్తాయి. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరిచి కంటిచూపును పెంచుతాయి.

బరువు తగ్గాలనుకునేవారికి.. సీమచింతకాయలు మంచి స్నాక్. ఇవి తింటే కడుపు నిండిన భావన కలిగి చిరుతిళ్లు తినాలన్న కోరిక తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిల్ని అదుపులో ఉంచడంతో పాటు ఒత్తిడి, అందోళన సమస్యల్ని కూడా తగ్గిస్తాయి.

ఇవి డ్రై ఫ్రూట్స్‌కు ప్రత్యామ్నాయం

డ్రై ఫ్రూట్స్. ఈమధ్య చాలామంది డ్రైఫ్రూట్స్ తింటున్నారు. దీనితో వాటి ధరలు కూడా పెరిగిపోతున్నాయి. డ్రైఫ్రూట్స్ కొనలేనివారు వాటికి బదులుగా చౌకైనవి తినవచ్చు. అవేమిటో తెలుసుకుందాము.

వేరుశెనగలు- బాదంపప్పుకు బదులు వేరుశెనగ తినవచ్చు. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, సెరోటోనిన్, ఐరన్, కాల్షియం, జింక్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి.

అరటిపండు- అరటిపండు కూడా శ్రీరామ వలె పోషకమైనది. అరటిపండులో ఫైబర్, పొటాషియం, ఫాస్పరస్, పొటాషియం, కాల్షియం ఉంటాయి. పుచ్చకాయ గింజలు- జీడిపప్పులాగే పుచ్చకాయలో కూడా పోషకాలు పుష్కలం. ఐరన్, క్యాల్షియం, ప్రొటీన్లు దీని గింజల్లో ఉంటాయి.

లిన్సీడ్- పిస్తాపప్పులకు బదులుగా లిన్సీడ్ తినండి. ఇందులో కొవ్వు, పీచు, ప్రొటీన్, ఫైటోకెమికల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి.

శెనగలు- మీరు గ్రాము ఎండుద్రాక్షకు బదులుగా పీటిని తినవచ్చు. ఎండుద్రాక్షలో లాగానే ఇందులోనూ చాలా కేలరీలు ఉంటాయి.

పొద్దుతిరుగుడు విత్తనాలు- వాల్‌నట్‌లకు బదులుగా పొద్దుతిరుగుడు విత్తనాలను తినండి. ఇందులో మాంగనీస్, కాపర్, ఫోలిక్ యాసిడ్, ఒమేగా-3 ఉంటాయి. సోయాబీన్ - బాదం, వాల్‌నట్‌లకు బదులుగా ఇవి తినండి. ఇందులో ప్రొటీన్లు, వి విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి.

బెల్లం, శనగలు కలిపి తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు

మన శరీరం బలంగా ఉండాలంటే ప్రొటీన్లు, కాల్షియం, ఐరన్, మినరల్స్ ఉన్న ఆహారం తినడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇవన్నీ కూడా మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. అయితే బెల్లంతో ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. శెనగలు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శనగల్లో ప్రొటీన్, కాల్షియం, మెగ్నీషియం, వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. బెల్లంలో ఐరన్, మెగ్నీషియం లభిస్తాయి. అయితే ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే ఎన్నో వ్యాధులకు చెక్ పెట్టవచ్చు.

జీవక్రియను పెంచడంలో: ప్రతిరోజూ ఉదయం శనగలు, బెల్లం కలిపి తింటే కండ రాలు దృఢంగా మారుతాయి. వ్యాయా యం చేసే వారు, జిమ్‌కు వెళ్లేవారు వీటిని తప్పనిసరిగా తీసుకోవాలి. ఎందుకంటే బెల్లంలో పొటాషియం పుష్కలంగా ఉండడం వల్ల జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

బరువు తగ్గుతారు: ప్రస్తుతం చాలా మంది ఎదుర్కొంటున్న సమస్యలు అధికబరువు, ఊబకాయం. బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి శనగలు, బెల్లం దివ్యౌషధం లాంటివి. వీటిని రోజువారీ ఆహారంలో తీసుకుంటే బరువు తగ్గుతారు. ప్రతిరోజూ 100గ్రాముల శనగలను ఆహారంలో తీసుకుంటే శరీరానికి 19 గ్రాముల ప్రొటీన్ అందుతుంది.

ఎసిడిటిని దూరం చేస్తుంది: ప్రస్తుత కాలంలో చాలామంది ఎసిడిటి సమస్యతో భాదపడుతున్నారు. ఎసిడిటి సమస్యను తగ్గించాలంటే బెల్లం, శనగలు ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఇవి మీ జీర్ణశక్తిని బలంగా ఉంచుతాయి. శనగల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. ఈ సూపర్ ఫుడ్ డైజెస్టివ్ ఎంజైమ్‌లను యాక్టివేట్ చేస్తాయి.

జ్ఞాపకశక్తి పెరుగుతుంది: పీటిని డైట్ లో చేర్చుకుంటే జ్ఞాపకశక్తికి పెరుగుతుంది. ఇది శరీరంలో సెరోటోనిన్ అనే హార్మోన్‌ను మెరుగుపరుస్తుంది. దీంతో మీ మెదడు పనితీరు బాగా పెరుగుతుంది. అంతేకాదు ఒత్తిడి కూడా తగ్గుతుంది.

దృఢమైన దంతాల కోసం: శనగలు , బెల్లం కలిపి తింటే ఎముకలు, దంతాలు బలంగా ఉంటాయి. పీటిలో ఉండే భాస్వరం దంతాలను బలపరుస్తుంది. 10 గ్రాముల బెల్లం 4 మిల్లీగ్రాముల భాస్వరం, 100 గ్రాములకు 168 మిల్లీగ్రాముల లభిస్తుంది.

గుండె జబ్బులను నయం చేస్తాయి: గుండె సంబంధిత సమస్యలను నయం చేయడంలో శనగలు, బెల్లం ఎంతగానో సహాయపడతాయి. అధిక రక్తపోటును నియంత్రించ డంలో ఉపయోగపడతాయి. శనగల్లో కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది. కాబట్టి పీటిని ప్రతిరోజూ ఆహారంలో చేర్చుకోవడం మంచిది.

రక్తహీనత దూరమవుతుంది: రక్తం రక్తహీనత సమస్యతో బాధపడుతుంటే శెనగలు, బెల్లం కలిపి తినవచ్చు. ఈ రెండూ ఐరన్ పుష్కలంగా ఉన్న కారణంగా రక్తంలో ఆక్సిజన్, ఎర్ర రక్త కణాలను పెంచి శరీరంలో రక్తహీనతను దూరం చేస్తుంది.

గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

విజయనగరం: గిరిజనుల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని, బొబ్బిలి శాసన సభ్యులు శంబంగి వెంకట చినప్పల నాయుడు అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అదివాళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఈ కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మయూర్ అశోక్, ఎంఎల్ఏ శంబంగి చినప్పల నాయుడు, డిఆర్ఓ ఎం.గణపతి రావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంఎల్ఏ శంబంగి మాట్లాడుతూ, ఆదివాసీల అభివృద్ధికి, సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. వారికి పింఛన్లు తదితర సంక్షేమ పథకాలను అందించడమే కాకుండా, పిల్లల చదువుకోసం గిరిజన సంక్షేమ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భూములను సాగు చేసుకుంటున్న గిరిజనులకు పోడు పట్టాలను పంపిణీ చేశామన్నారు. అంతేకాకుండా, గిరిజన రైతులకు రైతు భరోసాను కూడా వర్తింపజేసి, వారికి ఆర్థికంగా అండగా నిలిచామని చెప్పారు. తన నియోజకవర్గంలోని పలు గిరిజన గ్రామాల్లో స్వయంగా పర్యటించి, త్రాగునీరు, రహదారులు తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని చెప్పారు. ఇంకా మిగిలిన సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఎంఎల్ఏ తెలిపారు.

జిల్లా గిరిజన సంక్షేమాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఐక్యరాజ్యసమితి సూచనలకు అనుగుణంగా 1994 నుంచి ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. ప్రపంచ జనాభాలో సుమారు 5 శాతం మంది గిరిజనులు ఉన్నారని, పేదరికంలో 15 శాతం గిరిజనులదేనని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 7వేల భాషలు, 5వేల విభిన్న సంస్కృతులలో, గిరిజనులది విశిష్టస్థానమని పేర్కొన్నారు. గిరిజనులకోసం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను వివరించారు.

డిఎస్పీ ఎల్.శేషాద్రి మాట్లాడుతూ, నమ్మితే ప్రాణాలు ఇచ్చే నైజం గిరిజనులకు సొంతమని అన్నారు. రాజ్యాంగం గిరిజనులకు ఇచ్చిన హక్కులను కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. తమ జీవన భృతి కోసం పోడు వ్యవసాయం చేసుకొనే అవకాశాన్ని కల్పించాలని, చదువుకు తగ్గ ఉపాధి అవకాశాలను అందించాలని కోరారు. గిరిజనులు అభివృద్ధిలోకి రావాలంటే, చదువు ఒక్కటే మార్గమని ఆయన స్పష్టం చేశారు.

గిరిజన జెఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మి అప్పలరాజుదొర, గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.ఎస్.వరహాల దొర, గిరిజన సంఘం నాయకులు ముష్టల అమర్‌నాథ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో, జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. వాటిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన నేతలను ఈ సందర్భంగా సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, గిరిజన సంక్షేమశాఖ సిబ్బంది, ఉద్యోగులు, సంక్షేమ వసతిగృహ అధికారులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

కారును ఢీకొన్న గూడ్సురైలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖలో పెను ప్రమాదం తృటిలో తప్పింది. రైలు పట్టాలు దాటుతున్న కారును గూడ్సు రైలు ఒకటి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులోని నలుగురు ప్రయాణికులు సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. నిజానికి ఆ నలుగురికీ అయువు తీరిపోయిందనుకునే సమయంలో అద్భుతం జరిగింది. గూడ్సు రైలు లోకోపైలెట్ వేగాన్ని తగ్గించడంతో కారులోని ప్రయాణికులు దోర్లు తెరుకుని బయటపడి ప్రాణాలు కాపాడుకున్నారు. కాని, గూడ్సు రైలు ఢీకొనడంతో కారు మాత్రం నుజ్జు నుజ్జు అయింది. ఈ ఘటన విశాఖపట్టణంలోని షీలా నగర్ పోర్టు రోడ్డులో మంగళవారం అర్ధరాత్రి సమయంలో చోటుచేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల మేరకు విశాఖపట్టణానికి చెందిన రిటైర్డ్ నేవీ అధికారి కుటుంబ సభ్యులు ఈ దారుణ అనుభవం ఎదుర్కొన్నారు. మృత్యు అంచుల వరకు వెళ్లి వచ్చారు. అయితే, బాధిత కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు పోలీసులు ఈ వివరాలను గోప్యంగా ఉంచారు. అయితే, పోలీసులు ఎంత గోప్యంగా ఉంచినప్పటికీ ఈ వివరాలను వెలుగులోకి వచ్చాయి. నేవీ విశ్రాంత అధికారి తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీహరిపురం నుంచి విశాఖ సిటికి బోలెనో కారులో వస్తున్నారు.

షీలా నగర్ పోర్ట్ రోడ్ మారుతి సర్కుల్ వద్ద లూప్ లైనును క్రాస్ చేస్తుండగా కారు ఉన్నట్టుండి మొరాయించింది. సరిగ్గా పట్టాలపైకి వచ్చి ఆగిపోయింది. ఆ సమయంలో గూడ్సు రైలు అదే ట్రాక్‌పై వేగంగా వస్తుంది. పట్టాల మధ్య కారు ఆగిపోవడాన్ని గమనించిన లోకో పైలెట్ రైలు వేగాన్ని తగ్గించారు. దీంతో కారులోని ప్రయాణికులంతా దోర్లు తెరుచుకుని బయటపడి ప్రాణాలు కాపాడుకున్నారు.

రైలును ఆపేందుకు లోకో పైలెట్ బ్రేకులు వేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. గూడ్సు రైలు వేగంగా వచ్చి కారును ఢీకొట్టింది. దీంతో కారు నుజ్జు నుజ్జు అయిపోయింది. ఈ ఘటనకు సంబంధించి గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

చేనేతల జీవితాల్లో వెలుగు నింపిన జగన్మోహన్ రెడ్డి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కొడిగడుతున్న తమ జీవితాలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెలుగులు నింపారని చేనేత కార్మికులు మంత్రి అమర్నాథ్‌కు, జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నాయ నాయుడు అధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కసింకోట మండలం తాళ్లపాలెం పంచాయతీ బంగారయ్యపేట గ్రామంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ సమయంలో చేనేత కార్మికులు మంత్రి అమర్నాథుని కలిసి చేనేత రంగం పుంజుకునేలా సహకరించారని, తిరిగి జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని చెప్పుకొచ్చారు. మంత్రి అమర్నాథ్ చేనేత మగ్గం దగ్గరికి వెళ్లి చీర నేతను పరిశీలించారు. ఇక్కడే నివసిస్తున్న 13 మంది చేనేత కార్మికులకు, వచ్చే నెల నుండి ఉచిత విద్యుత్ అందిస్తామని తెలిపారు.

అలాగే ఈ గ్రామంలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ గ్రామంలో కాలువల నిర్మాణం చేపట్టాలని స్థానికులు మంత్రి అమర్నాథుని కోరగా స్థానికులు సహకరిస్తే కాలువలను త్వరితగతిన నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోప్రజా సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడమే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని, అనకాపల్లి నియోజకవర్గంలో తను దృష్టికి వచ్చిన సమస్యలు అన్నిటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ వస్తున్నానని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సఫలీకృతం అవుతున్నాం కాబట్టే తాము ప్రజల ముందుకు ధైర్యంగా రాగలుగుతున్నామని అమర్నాథ్ చెప్పారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల వారిని ఆదుకునే కార్యక్రమాలు చేపట్టామని, దీంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా పెద్ద ఎత్తున చేస్తున్నందువలన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజల మద్దతు తెలియజేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువస్తే ప్రజలకు మరింత సుపరిపాలన అందించగలుగుతామనిఆయన తెలియజేశారు.

ఎ.పి.టిడ్కో చైర్మన్ ను ఆహ్వానించిన చెరుకు రైతులు

సీతానగరం మండలం, తామరఖండి గ్రామం హౌసింగ్ మరియు చెరుకు రైతుల గ్రామ నాయకుల అభ్యున్నం మేరకు వారితో కలిసి పంట పరిశీలనా మరియు సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కొరకు ప్రభుత్వ పెద్దల సహాయముతో సహాయమందించే దిశగా భరోసా కల్పించారు ఏ.పి.టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్.

పార్వతీపురం మన్యం జిల్లా ఏ.పి.టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ వారి పర్యటనలో భాగంగా సీతానగరం మండలం, తామర ఖండి గ్రామ ఎంపీటీసీ ఎగిరెడ్డి గౌరి, త్రినివాసరావు గారు మరియు ఇతర గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు చెరకు రైతుల సమస్యలను మరియు పంట కాలువల పూడిక గురుంచి నేరుగా వారితో కలిసి వారి సమస్యల నేరుగా తెలుసుకొని పరిష్కరించే దిశగా నాయకులతో కలిసి పర్యటించడం జరిగింది. మరియు అధికారులుతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కారం చేసే దిశగా మాట్లాడారు.

రైతుల యొక్క సమస్యలను అన్నింటిని వారి ద్వారా తెలుసుకొని వాటిని ప్రభుత్వ పెద్దల సహాయముతో తప్పక నెరవేర్చే విధముగా తన వంతు సహాయం అందిస్తానని ఎవ్వరూ అధైర్య పడవద్దని రైతులకు భరోసా ఇచ్చారు.

అనంతరం నిరుపేదలకు ఇస్తున్న ఇంటి స్థలాలులో త్వరిత గతిన ఇళ్ల నిర్మాణాలు చేపట్టి సొంత ఇంటి యజమానులు కావాలని లబ్ధిదారులను కోరారు.

తదుపరి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతు ప్రభుత్వము అని రైతుల పక్షన భారత దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధముగా రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి నిరుపేద రైతులకు అండగా నిలిచిన ఘనత మన ప్రభుత్వం నకు మాత్రమే దక్కుతుందని కొనియాడారు. ఇటువంటి మంచి పరిపాలన అందిస్తున్న మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని అందరూ ఆశీర్వదించాలని రాబోయే రోజుల్లో వారే ముఖ్యమంత్రిగా ఉండేటట్లు ఆశీర్వదించాలని రైతులను కోరారు.

దేశములో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న అన్ని రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూసేలా చేసిన ఘనత మన అభినవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని అనుటలో ఏటువంటి అతిశయోక్తి లేదని, తండ్రిని మించిన తనయుడు గా అన్ని వర్గాల వారు ఆనందముగా ఉండేటట్లు కృషి చేస్తున్న మన ప్రభుత్వం మన రైతు ప్రభుత్వం అది మన జగనన్న ప్రభుత్వమేనని తెలియజేశారు.

పై ఈ కార్యక్రమంలో పైన తెలిసిన గ్రామ పెద్దలుతో పాటుగా ముఖ్య ప్రజా ప్రతినిధులు,పెద్ద యెత్తున ప్రజలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

విజయనగరం: నులి పురుగుల నివారణ ద్వారా పిల్లల ఆరోగ్యానికి పూర్తి రక్షణ లభిస్తుందని రక్తహీనత సమస్యలు తొలగిపోతాయని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. 1-19 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలకు 400 గ్రా. మాత్రలు వేయటం ద్వారా బంగారు భవిష్యత్తును అందించవచ్చని హితవు పలికారు. ఆగస్టు 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో నిర్వహించబోయే కార్యక్రమాల నిమిత్తం బుధవారం తన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆల్బెండజోల్ మాత్రలు వేయటం ద్వారా పిల్లల్లో హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుందని, ఇతర అనేక ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు.

జిల్లా వ్యాప్తంగా 4,834 కేంద్రాల్లో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా జిల్లా కేంద్రంలోని మహారాజ సంస్కృత కళాశాలలో గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్, డిప్యూటీ స్పీకర్, జిల్లా పరిషత్ ఛైర్మన్ చేతుల మీదుగా కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నామని వెల్లడించారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఈ మేరకు అన్ని కేంద్రాల్లో ఏర్పాట్లు చేశామని అవసరమైనంత మేరకు మాత్రలు సరఫరా చేశామని పేర్కొన్నారు. ఒకే రోజు 3,60,974 మంది 1-19 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశామని వివరించారు. అన్ని విభాగాల అధికారులు, ప్రజలు భాగస్వామ్యమై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

మిగిలిపోయిన వారికి 17వ తేదీన

గురువారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమంలో ఒక వేళ ఎవరైనా మందులు తీసుకోలేకపోయినట్లయితే వారి కోసం ప్రత్యేకంగా 17వ తేదీన ఆల్బెండజోల్ మాత్రలు అందజేస్తామని డీఎం&హెచ్ఓ స్పష్టం చేశారు. అలాగే ఏడాది లోపు వయసు కలిగిన చిన్నారులు, మూడు నెలల లోపు గర్భిణీలు ఈ మాత్రలను తీసుకోరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో భాగంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవానికి సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు.

సమావేశంలో డిప్యూటీ డీఎం& వాచ్యో దా. రవి కుమార్, డెమో చిన్నతల్లి, ఎపిడెమిక్ సెల్ ఇన్ఛార్జి సత్యరాజ్, ఆర్.బి.ఎస్.కె. ఇన్ఛార్జి లోకనాథ్ ప్రశాంత్, రమణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

1407 జంటలకు వై.ఎస్.ఆర్ కళ్యాణ మస్తు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో 1407 జంటలకు వై.ఎస్.ఆర్ కళ్యాణ మస్తు ఆర్థిక సహాయం మంజూరు చేసినట్లు ఇంచార్జ్ కలెక్టర్ మయూర్ అశోక్ తెలిపారు. వై.ఎస్.ఆర్ కళ్యాణ మస్తు, వై.ఎస్.ఆర్ షాది తోఫా పథకం క్రింద 2023 ఏప్రిల్ - జూన్ త్రైమాసికంలో వివాహం చేసుకున్న 18,883 జంటలకు రూ.141.60 కోట్లు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ఈడేపల్లి నుండి వర్చువల్ గా బుధవారం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వర్చువల్ కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంచార్జ్ శాసన సభ్యులు శంబంగి చిన్న అప్పల నాయుడు, డి ఆర్ డి ఏ పి.డి కళ్యాణ చక్రవర్తి, జి.ఎస్.డబ్ల్యూ. జిల్లా కార్జినేటర్ నిర్మల దేవి, రెడ్డికే బెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రౌతు భాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏసి అనంతరం జిల్లా కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ జిల్లాలో 1168 బిసి - జంటలకు, 149 ఎస్.సి జంటలకు, 26 ఎస్.టి జంటలకు, 17 దివ్యాంగ జంటలకు, 7 మైనారిటీ జంటలకు వెరసి 1407 జంటలకు రూ.8.32 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. వై.ఎస్.ఆర్ కళ్యాణ మస్తు, వై.ఎస్.ఆర్ షాది తోఫా పథకాలతో ఆర్థిక కారణాలతో మధ్యలోనే విద్యను నిలిపివేసే అవకాశం బాగా తగ్గుతుందని అన్నారు. సామాజిక మార్పులో ఒక విశిష్టమైన పాత్రను పోషిస్తుందని అనడంలో సందేహం లేదని ఆయన చెప్పారు. ఎస్.సి, ఎస్.టి, బి.సి తదితర వర్గాలకు ఇది ఎంతో సహాయంగా ఉంటుందని ఆయన అన్నారు. సామాజిక, ఆర్థిక వెనుకబాటు నుండి బయటకు రావడానికి, సామాజిక హోదా, సామాజిక సామరస్య సాధనకు ఇది దోహదం చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేశారు.

ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె.కె రాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కె కె రాజు విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయానికి విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకి స్వయంగా వచ్చి విన్నవించారు. వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలను వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

డైట్ కళాశాలలో ముగిసిన సైబర్ సెక్యూరిటీ వర్కుషాప్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి విద్యాసంస్థలలోని దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు విద్యార్థులకు జరిగిన సైబర్ సెక్యూరిటీ వర్కుషాప్ ముగిసింది. ఈ రెండు రోజుల వర్కుషాప్‌లో పాల్గొన్న విద్యార్థులకు కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి సహకారంతో సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ వర్కుషాప్ ద్వారా విద్యార్థులు సైబర్ సెక్యూరిటీ కోర్సు నేర్చుకోవటం వలన కలిగే ఉపయోగాలను తెలుసుకున్నారు. ఈ కోర్స్ వలన నిజ జీవితంలో కలిగే సైబర్ క్రైమ్స్ కనుక్కొని సులభంగా కనిపెట్టవచ్చని జరగకుండా అరికట్టడంలో కావలసిన టెక్నాలజీని ఉపయోగించి సైబర్ క్రైమ్‌ని తగ్గించవచ్చని తెలియజేసారు . కళాశాల చైర్మన్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ కోర్స్ వలన మంచి ఉద్యోగాలు సంపాదించడానికి ఉపయోగపడతాయని చెప్పారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఈ సైబర్ క్రైమ్ ఎక్కువగా జరుగుతున్నందున యిటువంటి కోర్స్ ను నేర్చుకోవడం వలన సమాజములో యిటువంటి నేరములు తగ్గుతాయని తెలిపారు. ఈ వర్కుషాప్ నకు రిసోర్స్ పర్సన్స్ గా చిగురుపాటి కిరణ్ మట్లాడుతూ విద్యార్థులు ఈ వర్క్ షాప్ ద్వారా వారిలోని నైపుణ్యాన్ని మరింత పెంచుకున్నారు అని చెప్పారు. వర్క్ షాప్ లో పాల్గొనడానికి అవకాశం ఇచ్చిన చైర్మన్‌కి ,ప్రిన్సిపాల్ గారికి, సి స్ ఈ విభాగాధిపతి డాక్టర్ సుజాతకి అభినందనలు తెలిపారు.

వెనుకబడిన వర్గాలు రాజ్యాధికారం కోసం సంఘటితంగా పనిచేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): దేశవ్యాప్తంగా 72 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల కులాల వారి జనాభా లెక్కలు కేంద్ర ప్రభుత్వం తేల్చాలని ఆల్ ఇండియా బీసీ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఏల్చూరి సైదారావు కోరారు. తిరుపతిలో జరిగిన అఖిలభారత బీసీ మండల ఎనిమిదవ మహాసభ ఆలిండియా బిసి ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బీసీ ఎస్సి ఎస్టీ మైనార్టీ వర్గాలు ఒక వేదిక పైకి వచ్చిరాజ్యాధికారం చేజిక్కించుకోవాలని ఒక్క ఉత్తరాంధ్రలోనే 72% వెనుకబడిన వర్గాల వారు ఉన్నారని సైదారావు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ లో వెనుకబడిన వర్గాల వారి ఓట్లతో అగ్రకులాల వారు రాజ్యాధికారం చేజిక్కించుకుంటున్నారని ఇప్పటికైనా వెనుకబడిన వర్గాల వారు ఏ ప్రాంతంలో వారు ఆ ప్రాంతంలో ఒక అవగాహనకు వచ్చి రాబోయే ఎన్నికలలో ఓటు బీసీ అభ్యర్థులకువేసి గెలిపించాలని సైదారావు కోరారు.

దేశవ్యాప్తంగా ఉన్న వెనుకబడిన వర్గాల నాయకులు జస్టిస్ ఈశ్వరయ్య ఏపి బీసీఎఫ్ అధ్యక్షులు తెలంగాణ నుండి అనురుద్దేవ్ ఓవైసీ మధు నాయక్ గోవా కమలేష్ గుప్తా అస్సాం చేతన్ సైది మహారాష్ట్ర బుగేశ్వరి సైన్ రాజస్థాన్ బాబన్ రావు టావాడ్ నేషనల్ వైర్మన్ మహారాష్ట్ర కె శంకరరావు ఏపి బీసీ ఎఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పి రామ్ మోహన్ రావు ఎపిబిసిఎఫ్ జనరల్ సెక్రెటరీ బొడ్డేపల్లి దామోదర్ రావు ఏపిబిసిఎఫ్ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు మాజీ పార్లమెంటు సభ్యులు దేశవ్యాప్తంగా ఉన్న బీసీ నాయకులు పాల్గొన్న ఈ సభలో ఉత్తరాంధ్ర నుండి నాకు అవకాశం రావడం అనందదాయకంగా ఉన్నాదని సైదారావ్ ఆనందం వ్యక్తపరిచారు.

బాల్య వివాహాల నివారణ, పిల్లల చదువులను ప్రోత్సాహించడమే ప్రభుత్వ లక్ష్యం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫాతో వధువువరులకు ఆర్థిక లబ్ధి చేకూరనుందని జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్ పేర్కొన్నారు. వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా మూడవ విడత నిధుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. జిల్లాస్థాయి కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో జరిగింది.

అనంతరం వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా క్రింద జిల్లాలో 681 మంది లబ్ధిదారులకు రూ.4.24 కోట్ల నమూనా చెక్కును వధువువరులకు ప్రజాప్రతినిధులతో కలిసి జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఆర్థిక లబ్ధిని లబ్ధిదారుల తల్లుల ఖాతాలో జమచేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను నివారించడం, పిల్లల చదువులను ప్రోత్సహించడం, పేద కుటుంబాలకు చెందిన వధువుల తల్లిదండ్రులను ఆర్థికంగా ఆదుకోవడమే ఈ పథకం ఉద్దేశ్యమన్నారు. ఏప్రిల్ - జూన్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న రాష్ట్రంలోని అర్హులైన 18,883 మంది లబ్ధిదారులకు "వైఎస్ఆర్ కళ్యాణమస్తు", "వైఎస్ఆర్ షాదీ తోఫా" క్రింద రూ. 141.55 కోట్ల ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమచేసినట్లు చెప్పారు. అందులో భాగంగా జిల్లాలో రూ.4.24 కోట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 148 బిసి - ఎ జంటలకు రూ.76.50 లక్షలు, 111 బిసి - బి జంటలకు రూ.59.25, 290 బిసి - డి జంటలకు రూ.1.48 కోట్లు, 94 ఎస్.సి జంటలకు రూ.1.04 కోట్లు, 5 ఎస్.టి జంటలకు రూ.5.80 లక్షలు,3 భవన నిర్మాణ కార్మికుల జంటలకు 1.20 లక్షలు, 6 దివ్యాంగ జంటలకు రూ.9 లక్షలు, 24 మైనారిటి జంటలకు రూ.24 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. వై.యస్.ఆర్ కళ్యాణ మస్తు, వై.ఎస్.ఆర్ షాది తోఫా పథకాలతో ఆర్థిక కారణాలతో మధ్యలోనే విద్యను నిలిపి వేసే అవకాశం బాగా తగ్గుతుందని అన్నారు. సామాజిక మార్పులో ఒక విశిష్టమైన పాత్రను పోషిస్తుందని అనంరంలో సంచేహం లేదని అయన చెప్పారు. ఎస్.సి, ఎస్.టి, బి.సి తదితర వర్గాలకు ఇది ఎంతో సహాయంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ పథకాల క్రింద పేద కుటుంబాలకు చెందిన ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక చేయూత అందజేయడం జరిగిందని తెలిపారు.

పెందుర్తి నియోజకవర్గం సరిపల్లి గ్రామానికి చెందిన సి.హెచ్ త్రావణి మాట్లాడుతూ బిసి-డి కులానికి చెందిన సీతారాంను వివాహం చేసుకున్నానని తెలిపారు . వై.యస్.ఆర్ కళ్యాణ మస్తు క్రింద అందే ఆర్థిక సహాయం తమకు ఎంతగానో ఆర్థికంగా ఉపయోగపడుతుందని తెలిపారు. పెళ్లి అయిన వెంటనే వాలంటీరు, సచివాలయం సిబ్బంది వచ్చి వై.యస్.ఆర్ కళ్యాణ మస్తు క్రింద ఆర్థిక సహాయంను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారని, వచ్చిన సహాయాన్ని వృధా చేయకుండా ఉపయోగిస్తామని తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరికీ ఏదో ఒక పథకం క్రింద లబ్ధి కలుగుతుందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు, డిసిసిబి కార్పొరేషన్ వైర్మన్ కోలా గురువులు, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ చైర్ పర్సన్ మంతెన మాధవి, నగరాల కార్పొరేషన్ వైర్ పర్సన్ ఏల్లా సుజాత, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరక్టర్ కె.రామారావు, డీఆర్డిఎ ప్రాజెక్టు డైరక్టర్ శోభా రాణి, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇంచార్జ్ పుష్పిమ దేవి, ఇతర అధికారులు, వదూవరులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజాదర్బార్‌లో వచ్చిన మెడికల్ ట్రీట్మెంట్ నిమిత్తం పరిష్కారం దిశగా వెంటనే వారి ఇంట్లకు వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి.

మంగళగిరి రామకృష్ణ, 57సం"(ఆక్సిడెంట్‌లో చనిపోయారు - దహన ఖర్చుల కొరకు) దిగువ రెల్లి వీధి, శబరి నగర్, ఏవిఎన్ కాలేజ్ దగ్గర, 36వార్డ్ కి 10వేలు.

బాలంకి లక్ష్మి, 41సం" (సొరియాసిస్ - మెడిసిన్ కొరకు) చలువతోట, అల్లిపురం, 32వార్డ్ కి 5వేలు. ఆపదలో ఉన్నవారికి సకాలంలో ఆదుకొనే అపద్భాంధవుడు ఎమ్మెల్యే వాసుపల్లి. వైస్సార్సీపీ కార్యకర్తలకు అండగా ఎమ్మెల్యే వాసుపల్లి సేవలు అమోఘం. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవకై పరితపిస్తూ ఉంటారు ఎమ్మెల్యే వాసుపల్లి.

అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి వారికి ధైర్యం చెప్పి వారికి మందుల ఖర్చుల నిమిత్తం ఆర్థిక చేస్తున్నారు ఎమ్మెల్యే వాసుపల్లి.

10వేలు 36వార్డ్ దిగువ రెల్లి వీధి, శబరి నగర్, ఏవిఎన్ కాలేజ్ దగ్గర ఏరియా లో నివసించే వైస్సార్సీపీ కార్యకర్త, రెల్లి కుల సంఘం నాయకులు మంగళగిరి రామకృష్ణ 57సం" జగదాంబ జంక్షన్ సీఎంర్ షాపింగ్ మాల్ దగ్గరలో బైక్ ఆక్సిడెంట్‌లో చనిపోయారని వైస్సార్సీపీ నాయకులకు తెలియజేయగానే వెంటనే కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో పోస్టుమార్టం దగ్గరికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ దహన ఖర్చుల నిమిత్తం తన సొంత నిధుల నుండి 10వేలు ఆర్థిక సహాయం చేయటమే కాకుండా పోలీస్ అధికారులతో మాట్లాడి సీసీ కెమెరాలు తనిఖీ చేసి ఇన్సిడెంట్ ఎలా జరిగిందో పుటేజులు సేకరించి కేసు నమోదు చేసి చనిపోయినవారి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని ఆదేశించారు.

5వేలు 32వార్డ్ చలువతోట, అల్లిపురం ఏరియాలో నివసించే బాలంకి లక్ష్మి, 41సం" సొరియాసిస్ (చర్మ వ్యాధి)కి గురై ఇంటికే పరిమితం అయిన కారణంగా కుటుంబ పోషణ కష్టతరమై ఇబ్బందిగా ఉండని నాయకుల ద్వారా తెలియజేయగా వారి ఇంటికి వెళ్లి యోగక్షేమాలు ఆడిగి తెలుసుకొని తన సొంత నిధుల నుండి 5,000/-లు ఆర్థిక సహాయం చేసారు. అక్కడున్న ప్రజలందరూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేసారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారా లబ్ధి పొందినవారు & వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి జీవితాంతం రుణపడి ఉంటామని సీఎం జగన్ మోహన్ రెడ్డికి మరియు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు జెసిఎస్ ఇన్‌చర్జ్ కుల నీలకంఠం, స్టేట్ కళింగ వైశ్యాస్ డైరెక్టర్ సకలభక్తుల ప్రసాద్ రావు, బోణి దేవా, బాబుల్ (కిను, బొడ్డేటి ప్రసాద్, లండా రమణ, బొగ్గు శ్యామ్, ఆదివిష్ణు, బొడ్డేటి కిషోర్, బంగారమ్మ, కృష్ణవేణి, భవాని, దేవుడు లక్ష్మి, కోటి, గోవింద్, రమేష్, భానుమూర్తి, నీరజ్, & 36వార్డ్ నాయకులు చెన్నా శ్రీధర్, పూడి మధు, సుధాకర్, మీసాల ఆశోక్, లక్ష్మణ్, రామకృష్ణ కుటుంబ సభ్యులు, వైస్సార్సీపీ కార్యకర్తలు, సచివాలయం కన్వినర్స్, గృహసారథులు తదితరులు హాజరయ్యారు.

మహిళకు అరుదైన శస్త్ర చికిత్స

కడుపులోంచి 15 కిలోల కణితిని బయటకు తీసిన వైద్యులు

కడుపు నొప్పితో బాధపడుతున్న ఓ మహిళ కడుపు నుంచి 15 కిలోల కణితిని వైద్యులు తొలగించారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ ఓ మహిళకు శస్త్ర చికిత్స చేసి కణితిని బయటకు తీశారు. ఓ మహిళ కడుపు నొప్పితో ఇండోర్ లోని ఇండెక్స్ ఆస్పత్రిలో చేరారు. రజనుకు సైగా వైద్యులు, సహాయక సిబ్బందితో కూడిన బృందం 41 ఏళ్ల మహిళ పాత్రికడుపు నుంచి ప్రాణాంతక కణితిని తొలగించారు. ఈ కణితి తొలగించడానికి రెండు గంటల సుదీర్ఘ శస్త్రచికిత్సను నిర్వహించారు.

కణితి భారీగా ఉండడంతో పాటు ఆహారం తిన్నప్పుడు, నడిచేటప్పుడు కూడా రోగికి ఇబ్బంది కలుగుతున్నందున వైద్య ప్రక్రియ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు సర్జన్ల బృందంలో భాగమైన డాక్టర్ అతుల్ వ్యాస్ తెలిపారు. ఏదైనా పొరపాటు జరిగితే ప్రాణాపాయం జరిగే అవకాశం ఉన్నందున శస్త్రచికిత్స చేసేటప్పుడు బృందం చాలా జాగ్రత్తగా ఆపరేషన చేసినట్లు చెప్పారు. కణితి అనేక నరాలను కప్పివేసిందన్నారు. అందుకే శస్త్ర చికిత్సకు చాలా సమయం పట్టిందన్నారు.

మహిళ బరువు 49 కిలోలు కాగా 15 కిలోల ట్యూమర్‌ని ఆమె లోపల మోసిందని వైద్యులు తెలిపారు. దీంతో ఆమె కడుపులో వాపు వచ్చిందన్నారు. కొద్ది రోజులు ఆగితే కణితి పగిలి ఆమె ప్రాణం పోయే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఆ మహిళ క్షేమంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇండెక్స్ ఆసుపత్రికి వచ్చే ముందు వారు మహిళను అనేక ఆసుపత్రులకు తీసుకెళ్లారని రోగి కుటుంబ సభ్యులు తెలిపారు. అండాశయ కణితి కనుగొనబడినప్పుడు, వైద్యులు శస్త్రచికిత్స అవసరమని కుటుంబ సభ్యులకు చెప్పారు.

వైద్యుల కృషిని ఆస్పత్రి వైర్మన్ సురేశ్‌సింగ్ బదౌరియా, వైస్ వైర్మన్ మయాంక్‌రాజ్ సింగ్ బదౌరియా ప్రశంసించారు. కొన్నేళ్ల క్రితం ముంబైలో ఓ వ్యక్తికి అరుదైన ద్వైపాక్షిక చేతి మార్పిడి శస్త్రచికిత్స జరిగింది. 22 ఏళ్ల యువకుడు ఘోర ప్రమాదంలో తన రెండు చేతులు, కళ్లను కోల్పోయాడు.

సంక్లిష్టమైన ద్వైపాక్షిక చేతి మార్పిడి శస్త్రచికిత్స దాదాపు 13 గంటల పాటు కొనసాగింది.

శ్రీ సత్యసాయి సేవా సమితి వైస్ ఏరియా కన్వీనర్, మరియు సేవాదళ్ సభ్యులు అక్కయ్యపాలెం జి.వి. ఎమ్.సి. స్కూల్‌లో 25 మంది దివ్యాంగ విద్యార్థులకు పలక-బలపాలు ఇచ్చారు.

బంగారు ఆభరణాలకు హాల్ మార్క్, హెచ్‌యుఐడీ తప్పనిసరి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): బంగారు నగల దుకాణాల్లో విక్రయించే ఆభరణాలకు హాల్‌మార్క్, హెచ్‌యుఐడీ (యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్) తప్పనిసరిగా ఉండాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు. భారత వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఏపీటీఎఫ్ కోలపట్ట అప్పారావు ఉపాధ్యాయ భవనంలో 'వినియోగదారుల రక్షణ చట్టం'పై జరిగిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తరుగు పేరుతో బంగారు ఆభరణాల షాపుల మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, మోసాలను టీఐఎస్, తూనికలు, కొలతల శాఖ దృష్టికి తీసుకెళ్లాని విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్‌లో కొనుగోలుచేసిన వస్తు సేవల్లో లోపాలుంటే వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించి న్యాయం, నష్టపరిహారం పొందవచ్చన్నారు. సమన్వయ పరిష్కారానికి అవసరమైన సహకారాన్ని అధ్యక్ష చట్టం ద్వారా పొందవచ్చన్నారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రశీదుంటేనే సేవల్లో లోపాలుంటే ప్రశ్నించవచ్చన్నారు. బాధిత వినియోగదారులు ఉన్న చోట నుంచే వినియోగదారుల కమిషన్‌లో కేసు దాఖలు చేయవచ్చునని, దాఖలు చేసిన కేసు 90 రోజుల్లోగా పరిష్కారమయ్యేలా వెంకటరమణ స్పష్టం చేశారు. వినియోగదారుల కమిషన్‌లో కేసు దాఖలుకు ముందు ప్రభుత్వం నియమించిన మధ్యవర్తిత్వ కేంద్రాలను కూడా ఆశ్రయించి న్యాయం పొందవచ్చున్నారు. వినియోగదారులు హక్కుల రక్షణ, వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ 1967 నెంబరును ఆశ్రయించవచ్చన్నారు. కొనుగోలు చేస్తున్న వస్తువులు, సేవలపై గరిష్ట పరిమాణం, గ్రేడ్, అందులో కలిపిన పదార్థాలు, రంగులు, రసాయనాలు, ఎలా ఉపయోగించాలో తెలిపే ప్రకటనను వినియోగదారులు ఖచ్చితంగా గమనించాలన్నారు. వస్తు, సేవా లోపాలపై అవగాహన, విషయ పరిజ్ఞానంతో ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని కాండ్రేగుల వెంకటరమణ పిలుపునిచ్చారు.

భారత వికాస్ పరిషత్ అధ్యక్షుడు ఏ.ఓంరాము అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కార్యదర్శి ఎన్.ఏ.వి.వర్మ, కోశాధికారి డి.శివరాము, సభ్యులు పంకాలయ ఈశ్వరరావు, బుద్ధ అప్పారావు, డి.కాళిదాస్, వై.కేశవరావు, కె.రమణఅప్పారావు, శేషగిరిరావు, సాంబమూర్తిరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినియోగదారుల రక్షణ, సమాచార హక్కు చట్టాలపై పలువురు సభ్యుల సందేహాలను ఆయన నివృత్తి చేశారు. అనంతరం కాండ్రేగుల వెంకటరమణను భారత వికాస్ పరిషత్ ఘనంగా సత్కరించింది.

ఘనంగా ఎ.పి. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం

ఆంధ్ర ప్రదేశ్ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం 5వ వ్యవస్థాపక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. దాంతో పాటు ప్రపంచ స్థానిక ప్రజల అంతర్జాతీయ దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకుల పతి ప్రొఫెసర్ టి.వి.కట్టిమణి సభా అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ వేదికకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ అశోక్ కుమార్ గంగూలీ, డైరెక్టర్ ఆఫ్ ఐఐటిఇఆర్, బరంపుర్, హాజరై ప్రారంభోపన్యాసం చేశారు. అయన మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటీని ప్రపంచ స్థాయి సంస్థగా అభివృద్ధి చేయాలని.. దానికి టీమ్‌వర్క్ అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన ప్రొఫెసర్ మురళి గాంధీ, రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఎన్ సి ఈ ఆర్ టి, మైసూర్ ప్రసంగిస్తూ కొత్త ఆవిష్కరణ గత జ్ఞాపకాల నుండి లేదా పుస్తకాల నుండి పుట్టదు, కానీ స్వేచ్ఛా మనస్సు నుండి, ఉత్సుకతలో నిండిన యువ మనస్సు నుండి పుడుతుందని తెలిపారు. విద్యాసంస్థల యొక్క ఉత్సుకత, ఆవిష్కరణ, జీవనాధారంగా చేయడానికి జాతీయ విద్యా విధానం యొక్క సిఫార్సులను తప్పనిసరిగా అమలు చేయాలని పేర్కొన్నారు.

అనంతరంప్రపంచ స్థానిక ప్రజల అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపకులపతిప్రొఫెసర్ టి. వి. కట్టిమణి ప్రసంగించారు. తన స్వాగత ప్రసంగంలో గత ఐదు సంవత్సరాలలో విశ్వవిద్యాలయం యొక్క విజయాలు మరియు వృద్ధి ప్రయాణం గురించి ప్రస్తావించారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రస్తుత విద్యార్థులు,పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు మరియు త్రైయోభిలాషులందరికీ అభినందనలు తెలిపారు.అలానే డాక్టర్ ఎస్.రంగనాథన్131వ జయంతి సందర్భంగా లైబ్రేరియన్స్ డే సెలబ్రేషన్స్‌లో భాగంగా డిజిటల్ లైబ్రరీ ప్రారంభోత్సవం చేశారు.

వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొ. జితేంద్ర మోహన్ మిశ్రా వైర్మన్‌గా, డా. గంగు నాయుడు అర్థజెజంగ్ సెక్రటరీగా వ్యవహరించారు. యూనివర్సిటి అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని సందడి చేశారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ అధ్యక్షులు పైల వెంకట పద్మ లక్ష్మి ఇనివాస్ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో హేమ సుందరావు ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండలములో గల ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు విధిగా హాజరుకావాలని కోరారు.

చిరంజీవి వల్లే ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ : ఉండవల్లి

సినిమా పరిశ్రమ పిచ్చు కేనని, కానీ చిరంజివి మాత్రం కాదని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. ఏపీ ప్రభుత్వానికి చిరంజివి చేసిన సూచనలపై మంత్రులు, వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో మండిపడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం ఉండవల్లి రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో కేంద్రమంత్రిగా ఉన్న చిరంజివి పార్లమెంటులో గట్టిగా మాట్లాడటం వల్లే హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా వచ్చిందన్నారు. స్వయంగా మంత్రిగా ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడటం సాధారణ విషయం కాదన్నారు. అలాంటి చిరంజివి ప్రత్యేక హోదా కోసం ఏపీ మంత్రులు పోరాటం చేయాలని సలహా ఇవ్వడంలో ఏమాత్రం తప్పులేదన్నారు.

ఏపీ కంటే తెలంగాణ ఈ ఏడాది ధాన్యం ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉందని, ఇది సాగునీటి ప్రాజెక్టుల ద్వారానే సాధ్యమైందన్నారు. వాస్తవానికి టీడీపీ హయాంలో కంటే వైసీపీ హయాంలోనే పద్దెనిమిది శాతం అదనంగా ఆహార ధాన్యాల ఉత్పత్తులు పెరిగాయన్నారు. పోలవరం ప్రాజెక్టు ముందుకు కదలడం లేదని, ప్రభుత్వాలు మారినప్పటికీ ఈ ప్రాజెక్టు మాత్రం పూర్తి కాదని మరోసారి రుజువైందన్నారు. ఇది పూర్తి కావాలంటే టీడీపీ, వైసీపీ కాకుండా మరో ప్రభుత్వం రావాలన్నారు.

మరోపక్క, రామోజీరావుపై ఉండవల్లి నిప్పులు చెరిగారు. పత్రికను, ఛానల్స్‌ను అడ్డుపెట్టుకొని ఆయన అవకతవకలకు, అక్రమాలకు పాల్పుడ్డారని ఆరోపించారు. 'ఏదేశాలకు కళాంజలి కళాకృతులు' అంటూ కేంద్ర ప్రభుత్వ చర్యలను పత్రికలో రాసినందుకు సీనియర్ పాత్రికేయుడు ఏబీకే ప్రసాద్‌పై కేసు పెట్టారన్నారు. ఈ కేసులో రామోజీపై పోరాడలేక ఏబీకే పైన్ కట్టి బయటపడ్డారన్నారు. డబ్బులు ఉంటేనే కోర్టులో న్యాయం జరుగుతుందని అవేదన వ్యక్తం చేశారు. తనకు ప్రభుత్వం సహకరిస్తుంది కాబట్టే మార్గదర్శిపై పోరాటం చేస్తున్నట్లు చెప్పారు.

ఖాళీ స్థానాలకు ఉప ఎన్నికలు

రావికమతం, (విశాఖ సమాచారమ్): పంచాయతీ రాజ్ వ్యవస్థలో ఏర్పడ్డ ఖాళీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి చైతన్య, ఎంపీడీవో వెంకన్నబాబు నోటిఫికేషన్ వివరాలను నోటీస్ బోర్డులో (డిస్‌ప్లే) పెట్టారు.

ఈ ఉప ఎన్నికల సంబంధించి మండలంలో కవగుంట పంచాయితీ రెండో వార్డు. తట్టబంద పంచాయితీ 8 వ వార్డు మెంబర్లు ఖాళీ అయినందున ఆ స్థానాలకు ఎన్నికల నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమయింది. ఆగస్టు 8 నుంచి 10 వరకు నామినేషన్లు స్వీకరణ 11 న, స్క్రూట్నీ, 14న ఉపసంహరణ, 19 ఎన్నికల నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఓపిఆర్ట శ్రీనివాసరావు, కార్యదర్శులు స్వామి, సత్యనారాయణ, పలువురు పాల్గొన్నారు.

ఓటర్ల తనిఖీ కార్యక్రమం కోసం వేళలు నిర్దేశిస్తాం

విజయనగరం: జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న ఇంటింటికీ వెళ్లి ఓటర్ల తనిఖీ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు కలసి వెళ్లేందుకు వీలుగా ఏ సమయాల్లో ఇళ్ల సందర్శన చేపట్టాలో వేళలు నిర్దేశించి తెలియజేస్తామని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మయూర్ అశోక్ చెప్పారు. ఓటర్లు ఏ వేళల్లో ఇళ్ల వద్ద అందుబాటులో ఉంటారో గుర్తించి ఆ సమయాల్లోనే బూత్ స్థాయి అధికారులు వెళ్లేలా వేళలు నిర్దేశిస్తామని, ఆ విషయాన్ని ఏజెంట్లకు కూడా తెలిపి వారు కూడా తనిఖీల్లో పాల్గొనేలా చూస్తామన్నారు. రాజకీయ పార్టీలతో కలసి పనిచేసి జిల్లాలో ఆరోగ్యవంతమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమంపై బుధవారం కలెక్టర్ కార్యాలయంలో చర్చించారు. ఓటర్లకు అనుకూలంగా వుండే సమయాల్లో ఇళ్లను సందర్శిస్తేనే ఉపయోగం వుంటుందని పేర్కొన్నారు. ఇళ్ల తనిఖీకి వెళ్లినపుడు చాలా కుటుంబాలు ఇళ్ల వద్ద అందుబాటులో వుండటం లేదని ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ తెలిపారు. ఎన్నికల కమిషన్ ఓటర్ల తనిఖీల కోసం రూపొందించిన ఏప్ రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో పనిచేస్తుందని, అప్పుడు తనిఖీలకు సంబంధించి సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు చెప్పారు. సమావేశంలో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ నూకరాజు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ దేవప్రసాద్, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ ప్రతినిధి రొంగలి పోతన్న, ఆప్ పార్టీ ప్రతినిధి దయానంద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

రీసర్వే ప్రక్రియలో ఒక్కరోజు కూడా వృధా చేయొద్దు

విజయనగరం: రీ సర్వే ప్రక్రియలో ఒక్కరోజు కూడా వృధా కాకూడదని, ఇన్‌ఛార్జ్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆదేశించారు. ఎక్కువ సమయం లేదని, పెండింగ్ ఉన్నచోట రాత్రికూడా పనిచేసి, క్లియర్ చేయాలని సూచించారు. రీసర్వే ప్రక్రియలో భాగంగా మ్యూటేషన్ల కరెక్షన్, ట్రాన్జాక్షన్, స్టోన్ ప్లాంటేషన్ తదితర అంశాలపై మండలాల వారీగా తాశిల్దార్లు, ఆర్‌డిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సాయంత్రం సమీక్షించారు. విఎస్, విఆర్ఓ, తాశిల్దార్ ఆర్‌డిఓల లాగిన్‌లో మ్యుటేషన్లు ఒక్కరోజు కూడా పెండింగ్ ఉండటానికి వీల్లేదని స్పష్టం చేశారు. వచ్చిన వాటిని 24 గంటల్లోగా చూసి పంపించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చూపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. మ్యుటేషన్లను తాశిల్దార్లు, ఆర్‌డిఓలు గ్రామాల వారీగా ప్రతిరోజూ తనిఖీ చేయాలని సూచించారు. ఇప్పటికే నిర్ణయించిన తేదీలోగా పనులన్నీ పూర్తి చేయాలని, 10వ తేదీ నాటికి ఎక్కడా పెండింగ్ ఉండకూడదని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలు ఎదురైతే, వాటిని స్క్రీన్‌షాట్ తీసి ఉంచాలని సూచించారు. అన్ని మండలాల్లో స్టోన్ ప్లాంటేషన్ ఇంకా మొదలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పని పూర్తి చేయడానికి ఎక్కువ సమయం లేదని, రోజులు వృధా చేయకుండా, రోవర్స్‌ను పూర్తిస్థాయిలో వినియోగించాలని జెసి ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కేంద్రం నుంచి కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ సూర్యనారాయణ, సర్వేశాఖ ఎడి త్రివిక్రమరావు తదితరులు పాల్గొన్నారు.

డబ్బు, బంగారం కోసం స్నేహితుడ్ని హత్య చేసిన భార్యాభర్తలు

డబ్బు, బంగారం కోసం తోటి స్నేహితుడ్ని భార్యతో కలిసి హత్య చేసి బాడీ దొరక్కుండా మాయం చేసారు. మొదట మిస్సింగ్ కేస్ అనుకున్న పోలీసులకు విచారణ చేస్తున్న కొద్దీ విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఫుల్‌గా మద్యం పోసి కరెంట్ వైర్‌తో హత్య చేసి మృతదేహాన్ని లేకుండా చేశారు. కృష్ణాజిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దారుణ ఘటన చోసుకుంది. ఇక వివరాల్లోకి వెళ్తే సింగ్‌నగర్‌కు చెందిన పురుషోత్తంకు 11 ఏళ్ళుగా మొహిందర్ అనే మిత్రుడు ఉన్నాడు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మొహిందర్‌కు అప్పుడప్పుడూ డబ్బు సాయం చేస్తుండే వాడు పురుషోత్తమ్. పురుషోత్తమ్ దగ్గర ఎప్పుడు డబ్బులు ఉండటం ఒంటిపై బంగారం ఉండటంతో కన్నేసిన భార్యాభర్తలు ఎలాగైనా వాటిని దొంగిలించాలనుకుని హత్యకు ప్లాన్ వేశారు.

గత నెల 31న పురుషోత్తంను ఇంటికి తీసుకుని వచ్చి ఫుల్‌గా మద్యం పోశారు. ఆ తర్వాత ఇంట్లో వున్న కరెంట్ వైర్‌తో భర్త పీక బిగిస్తే భార్య శబ్దం చెయ్యకుండా కాళ్ళు పట్టుకుంది. దీంతో పురుషోత్తం ఊపిరాడక అక్కడికక్కడే చనిపోయాడు. దీంతో నిందితులు వెంటనే ఒంటిపై ఉన్న బంగారం మొత్తం తీసి చేసి బాడీ పడేద్దాం అనుకుంటే చుట్టూ జనం ఉండటంతో ఒక రోజు మొత్తం ఏమాత్రం అనుమానం రాకుండా స్మెల్ రాకుండా ఫుల్ ఏసి వేసి బాడీని ఇంట్లోనే ఉంచారు. ఆ రోజు దొంగిలించిన బంగారాన్ని గుంటూరు తీసుకుని వెళ్లి అమ్మేశారు. వాటి నుంచి వచ్చిన 1 లక్ష 70 వేలతో కొద్దిగా అప్పులు తీర్చారు. రాత్రయ్యాక అద్దె కార్ తీసుకుని బాడీని ప్యాక్ చేసి మూడు ఏళ్ళ చిన్నారిని వెంటపెట్టుకుని రాజమండ్రి ధవళేశ్వరం బ్రిడ్జి దగ్గర చీకటిగా వున్న ప్రదేశంలోకి వెళ్లారు. వాటర్ ఫ్లో ఎక్కువగా ఉన్న చోట బాడీని పడేసారు. ఎక్కడ ఎలాంటి అనుమానం రాకుండా ఎలాంటి ఆధారాలు దొరక్కుండా బాడీని మాయం చేయగలిగారు కానీ పోలీసుల నుండి మాత్రం తప్పించుకోలేకపోయారు.

పురుషోత్తమ్ అన్న కొడుకు తన బాబాయ్ కనిపించటం లేదని పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు. రంగంలోకి దిగిన పోలీసులు పురుషోత్తమ్ ఫోన్ మొహేందర్ ఇంటి వద్దే ఆఫ్ అవ్వటం, ఆ తర్వాత ఎవ్వరికీ కాంటాక్ట్ లేకపోవటంతో అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే మొహిందర్ వద్దకు వెళ్లి తమదైన శైలిలో విచారించారు. దీంతో అసలు వ్యవహారం మొత్తం బయటపడింది. చివరికి భార్యాభర్తలిద్దరని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే ద్వారంపూడి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): 41 డివిజన్‌లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఆదేశాలు మేరకు వైకాపా నాయకులు గోడి వెంకట్ ప్రతి రోజూ పలు వీధుల్లో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం మల్లయ్య ఆగ్రహారం, దాంట్ల వారి వీధి , చామర్తి వారి వీధి, చాగంటి వారి వీధి డివిజన్‌లో రోడ్డుసైడ్ అడ్డదిడ్డంగా ఎలక్ట్రికల్ సిమ్మెంట్ స్తంభాలు అడ్డంగా పడేసి ఉంచడంతో స్థానికులు ద్విచక్ర వాహనాలకు, ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు గమనించి కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి సిదిరి అప్పలరాజు కాకినాడ సిటీ ఎమ్మెల్యే సమక్షంలో కాకినాడ సిటీ అభివృద్ధి సమీక్షా సమావేశంలో ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తీసుకెళ్లగా బుధవారం సాయంత్రం క్రేన్ సహాయంతో ట్రాన్స్‌కో సిబ్బంది వాటిని తొలగించారు. కార్యక్రమంలో స్థానికులు, ట్రాన్స్‌కో సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పిఠాపురంలో ఆర్వోబి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): పిఠాపురంలో రైల్వే గేట్ నం.431 (ఉప్పాడ గేట్) పిఠాపురం పట్టణం, మండలం ప్రజలుకు కొత్తపల్లి, తోడంగి మండలం ప్రజలకు అత్యంత ముఖ్య మైనది. అంతేకాక తరచూ గేట్ మూయడం వలన ప్రయాణికుల ఇబ్బందులు వర్ణనాతీతం. రైళ్ళ సంఖ్య పెరగడం వలన పలు సార్లు గేట్ మూయవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. గతంలో రైల్వే శాఖ వంతెన నిర్మాణానికీ కేవలం రైల్వే పట్టాల పరిధికి మాత్రమే నిధులు ఇచ్చేది. రైల్వే గేట్ ప్రమాదాల వలన ప్రజలకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, దివ్యాంగులు కావడం మరియు ప్రయాణ సమయం అధికం కావడం జరుగతోంది. ఈ సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వము ""సేతుబంధన్"" పథకం ద్వారా ROB నిర్మాణ పూర్తి భాధ్యత తీసుకుంటుంది. రాష్ట్ర ప్రభుత్వము భూసేకరణ మరియు నష్టపరిహాన్ని చెల్లించే విధముగా నిర్ణయించారు. ఈ పథకంలో పిఠాపురం ROBకి ప్రతిపాద నలు పంపాలని ముఖ్య మంత్రి ని అభ్యర్థించగా తక్షణమే ఆదేశాలు జారీ చేసి కేంద్రానికి సిఫారసు చేసారు. రాష్ట్రం నుండి అనేక ప్రతిపాదనలు పంపగా. పిఠాపురం ROB (2nd phase) లో రెండవ ఫేజులో లిస్టు కాబడినది. వెంటనే ఢిల్లీలో నేషనల్ హైవే మంత్రిని, అధికారులను కలసి పరిస్థితి వివరించగా నితిన్ గడ్కరీ ఆదేశాలతో మొదటి ఫేజ్ లోనే మంజూరు ఇచ్చేలా GO ఇచ్చారు ఈ నిర్మాణానికి నిధులు కొన్ని నెలల క్రితం కేంద్ర ప్రభుత్వము పిఠాపురం ROB నిర్మాణం కోసం రూ 45 కొట్లు మంజూరు చేసింది, రాష్ట్ర ప్రభుత్వం CENTRAL ROAD INFRA STRUCTURE FUND క్రింద భూసేకరణ, నష్ట పరిహారం కోసం రూ.39కోట్లు మంజూరు చేయడం జరిగింది. ROB నిర్మాణానికి తుది అంచనాలు సుమారు రూ.60 కోట్లతో తయారు చేసి కేంద్రం ఆమోదం కు నివేదించారు . భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయగానే టెండర్ ప్రక్రియ సెప్టెంబరు పూర్తి కాగానే అక్టోబర్‌లో ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో శంకుస్థాపన కార్యకరమం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత ముఖ్యమైన జాతీయ రహదారుల నిర్మాణము కోసం కృషచేస్తున్న, కేంద్రాన్ని ఒప్పించి నిధులు మంజూరు చేసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, కేంద్ర మంత్రి వర్యులు నితిన్ గడ్కరికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులకు, రాష్ట్ర మంత్రులు దాడిశెట్టి రాజాకి పిఠాపురం ప్రజల తరపున ధన్యవాదములు తెలియజేశారు.

మహిళా ప్రొఫెషనల్స్ కోసం కెరీర్ ఎనేబుల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన లిండే

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహిళా ప్రొఫెషనల్స్ కోసం కెరీర్ ఎనేబుల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించినట్లు లిండే హెచ్ఆర్ హెడ్ నీతా చక్రవర్తి తెలిపారు. ఇటీవలే ఎన్‌కోర్.. విశ్రాంతి తర్వాత తమ వృత్తిని పునఃప్రారంభించాలనుకునే మహిళా నిపుణుల కోసం ప్రత్యేకంగా ఈ ప్రోగ్రామ్ ను ప్రారంభించామన్నారు. ఎన్‌కోర్ ట్రైనింగ్ ప్రోగ్రాం అనేది కెరీర్‌లో విరామం తీసుకున్న పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిగ్రీలు, డిప్లొమాలు లేదా అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు కలిగి ఉన్న వయస్సు గల మహిళలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ ప్రోగ్రామ్ పార్టిసిపెంట్ల నైపుణ్యాలను రిఫ్రెష్ చేయడంలోనూ, జ్ఞానాన్ని నవీకరించడంలోనూ సహాయపడే లక్ష్యంతో 12 నుంచి 18 నెలల పాటు సమగ్ర ఉద్యోగ శిక్షణను అందించనున్నామని తెలిపారు. కెరీర్ విరామంలో నైపుణ్యం మెరుగుపరచుకోవాలని చూస్తున్నా.. తిరిగి శిక్షణ పొందాలని చూస్తున్నా.. మహిళా నిపుణుల ప్రతిభను సామర్థ్యాన్ని వెలికితీయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఎన్‌కోర్ శిక్షణ శ్రామికశక్తిలో లింగ సమానత్వం పెంపొందించడానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇది కంపెనీ నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు.

ఈ ప్రోగ్రామ్ కార్యకలాపాలు, పంపిణీ, అమ్మకాలు, ఫైనాన్స్ వంటి వివిధ డొమైన్‌లలో లీనమయ్యే అభ్యాస అనుభవాన్ని అందిస్తుందన్నారు. శిక్షణ కాలంలో పార్టిసిపెంట్లు వారి పురోగతిని ట్రాక్ చేయడానికి మార్గదర్శకత్వం, గైడెన్స్ సాధారణ మూల్యాంకనాలు ఉంటాయన్నారు. ఈ ప్రోగ్రామ్ ఆచరణాత్మకంగా, ప్రయోగాత్మకంగా నేర్చుకోవడాన్ని నొక్కి చెబుతుందని తెలిపారు. ప్రాజెక్ట్‌లు, అసైన్‌మెంట్‌ల ద్వారా పార్టిసిపెంట్లు విశ్వాసాన్ని పొందేందుకు వారి నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించమంటే అక్రమ అరెస్టులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కేంద్ర కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో 'మోడీని గద్ది దించండి దేశాన్ని కాపాడండి' అనే నినాదంతో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో విజయవాడలో నిర్వహిస్తున్న శ్రామిక మహాగర్జన సభకు వెళ్లకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలను ఎక్కడ అక్కడ అడ్డగించి, గృహ నిర్బంధాలు, పోలీసులు అరెస్టులు చేయడాన్ని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన. లక్ష్మణ తీవ్రంగా వ్యతిరేకించారు. బుధవారం ఏఐటీయూసీ నాయకులు వాయిబోయిన శేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లక్ష్మణ మాట్లాడుతూ విజయవాడలో గర్జనకు ఒక పక్క పర్మిషన్ ఇస్తూ మరో పక్క రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టులు చేయడం ప్రభుత్వం పిరికి పంద చర్య అని అన్నారు. అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు అని అన్నారు. ఇలాంటి చర్యలు మానుకోకుంటే ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

పండగ వాతావారణంలో మన మట్టి-మన దేశం కార్యక్రమం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): అహింసాయుత పోరాటంతో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహనీయులతో పాటు దేశ రక్షణకోసం అహర్నిశలు కృషిచేసిన వీరుల త్యాగాలు మరువలేనివని, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని కలెక్టర్ డా. కృతికా శుక్లా అన్నారు. బుధవారం కాకినాడ రూరల్ మండలం, వాకలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో మన మట్టి-మన దేశం కార్యక్రమం జరిగింది. కలెక్టర్ కృతికా శుక్లా, కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, కాకినాడ ఆర్‌డీవో ఎన్‌వీవీ సత్యనారాయణ, జిల్లా పరిషత్ సీఈవో ఎ.రమణారెడ్డి తదితరులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మట్టికి నమస్సులు-వీరులకు వందనం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మట్టి దీపాలను చేతబట్టి దేశాభివృద్ధే లక్ష్యం, వలసవాద భావనల తొలగింపు, మన మూలాల గొప్పదనాన్ని చాటడం, సమైక్యత, పౌరుల విధుల పట్ల అవగాహన పెంపొందించడం వంటి అయిదు లక్ష్యాలకు సంబంధించి పంచప్రాణ్ ప్రతిజ్ఞ చేసిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా ఆజాదీకా అమృత్ మహోత్సవాల ముగింపు కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 9 నుంచి 20వ తేదీ వరకు వీరులను గౌరవిస్తూ శిలా ఫలకాల ఆవిష్కరణ, పంచ్ ప్రాణ్ ప్రతిజ్ఞ, వసుధ వందన్, వీరులకు వందనం, జాతీయ పతాక ఆవిష్కరణ తదితర కార్యక్రమాలను పంచాయతీ మొదలు అన్ని స్థాయుల్లో పండగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు వివరించారు. వసుధ వందన్ కింద అమృత వాటికల్లో స్థానికంగా ప్రత్యేకత కలిగిన 75 మొక్కలను నాటడం జరుగుతుందన్నారు. మన జిల్లా నుంచి అనేక మంది సైన్యంలో పనిచేసి, దేశానికి సేవచేసి ఇక్కడ స్థిరపడినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ చరిత్రను

తెలుసుకొని, దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. వీరుల త్యాగాలకు ప్రతీకలుగా నిలిచే శిలా ఫలకాలకు దగ్గరకు వచ్చి ప్రతి ఒక్కరూ సెల్ఫీ తీసుకోవాలని సూచించారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 51(ఏ)లో ప్రాథమిక విధులు పొందుపరచబడి ఉన్నాయని వీటిని నిర్వర్తించడం ద్వారా సమాజం అభివృద్ధి పథంలో పయనించేలా చూడొచ్చన్నారు. ఒక్కో మండలం నుంచి ఒకరు గ్రామాల నుంచి సేకరించిన మట్టిని కలశాల్లో తీసుకొని ఈ నెల 27, 28 తేదీల్లో ఢిల్లీకి చేరుకొని అక్కడ కర్తవ్య పథ్‌లో జరిగే కార్యక్రమంలో భాగస్వాములవుతారని వివరించారు. వాకలపూడి జిల్లా పరిషత్ పాఠశాలలో 75 మీటర్ల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినందుకు స్కూల్ ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు.

ఈ దేశంలో పుట్టడం మన అదృష్టం: శాసనసభ్యులు కన్నబాబు

కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు మాట్లాడుతూ మన మట్టి-మన దేశం కార్యక్రమం గొప్ప స్ఫూర్తివంతమైన కార్యక్రమమని పేర్కొన్నారు. భారతదేశంలో పుట్టడం మన అదృష్టమని సంస్కృతితో పాటు ఇంతటి భిన్నత్వంలో ఎకత్వం ఉన్న దేశం ప్రపంచంలో మరెక్కడా లేదన్నారు. మనది అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని ఎందరో త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని చలిలో, విపత్కర పరిస్థితుల్లో లక్షలాది వీరులు మన సరిహద్దుల వెంబడి విధులు నిర్వర్తిస్తుండటం వల్ల ఇప్పుడు ఇక్కడ మనం ఇక్కడ ప్రశాంతంగా ఉన్నామని వారి సేవలు మరువలేనివని పేర్కొన్నారు. 1971 యుద్ధం మొదలు ఎన్నో సందర్భాల్లో విశిష్ట సేవలు అందించిన సైనికులు మన కాకినాడలో స్థిరనివాసం ఏర్పరుచుకోవడం ఆనందదాయకమని అన్నారు. భారత ప్రధాని ఓ మంచి కార్యక్రమానికి రూపకల్పన చేశారని వీరుల సేవలను స్మరించుకునేందుకు ఇది గొప్ప కార్యక్రమమని కురసాల కన్నబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా వసుధ వందన్ కింద కలెక్టర్ కృతికా శుక్లా, శాసనసభ్యులు కురసాల కన్ననాబాబు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అదే విధంగా 13 మంది విశ్రాంత సైనికులను ఘనంగా సత్కరించి వారు దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఎక్స్ వారెంట్ ఆఫీసర్ నగేష్, నాయక్ వరప్రసాద్, పీవోఈ సీఆర్‌సీ ప్రసాద్, సిపాయ్ శ్రవరావు, నాయక్ సీహెచ్ నాగేశ్వరరావు, నాయక్ బి.మల్లేశ్వరరావు, నాయక్ జి.సుబ్బారావు, సార్జెంట్ వి.చలం, హానరరీ లెఫ్టినెంట్ శ్రీనివాసరావు, మాస్టర్ వారెంట్ ఆఫీసర్ జీఎస్ఎన్ మూర్తి, నాయక్ శ్రీరాములు, సి.శేషు, జూనియర్ వారెంట్ ఆఫీసర్ నగేష్ సత్కారం అందుకున్నారు. కార్యక్రమంలో

కాకినాడ రూరల్ జెడ్‌పీటీసీ నురుకుర్తి రామకృష్ణ, ఏఎంసీ ఛైర్మన్ గీసాల శ్రీనివాసు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి కెప్టెన్ డా. సత్యప్రసాద్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, డీపీవో ఆర్.విక్టర్, డీఎల్‌డీవో పి.నారాయణ మూర్తి, ఎంపీడీవో కె.స్వప్న, తహసీల్దార్ కె.మురార్జీ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని ప్రేమించండి-ప్రకృతిని పరిరక్షించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దేశాన్ని ప్రేమించడం, ప్రకృతిని పరిరక్షించడం యువత అలవరచుకోవాలని ఏయూ పీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఏయూ కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం పక్కని ఉన్న ఖాళీ స్థలంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. విద్యార్థులతో కలసి లక్ష్మణఫలం, రామఫలం, సీతాఫలం, జామ, దాల్చిన, ఉసిరి, మారేడు, జమ్మి, గుగ్గిలం, పనస, వాటర్ యాపిల్, పారిజాతం తదితర మొక్కలను నాటారు. ప్రకృతిని పరిరక్షించడం ఎంతో ప్రధానమన్నారు. నూతనంగా అభివృద్ధి చేసిన ఈ ఉద్యాన వనంలో పండ్ల మొక్కలు నాటడం మంచి పరిణామం అన్నారు. వివిధ రకాల పక్షులు వర్సిటీలో అధికంగా దర్శనమిస్తాయని, వీటికి ఆహారాన్ని అందించే క్రమంలో పండ్ల మొక్కలను నాటడం జరుగుతోందన్నారు. విద్యార్థులు ఒక్కో మొక్కను దత్తత తీసుకుని సంరక్షించే బాధ్యతను స్వీకరించాలని సూచించారు.

దేశం ప్రథమం అనే నినాదంతో యువత ముందుకు సాగాలన్నారు. దేశ భద్రత, దేశ ప్రగతి ఎంతో ముఖ్యమన్నారు. దేశ భక్తిని కలిగి ఉంటూ, దేశంకోసం పనిచేయాలని యువతకు దిశానిర్దేశం చేశారు. ప్రపంచానికి ఆదర్శంగా భారత్ నిలుస్తోందని, దేశానికి అతిపెద్ద వనరుగా యువత నిలుస్తున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని యువతరం సానుకూల ఆలోచనలు, ఉన్నత లక్ష్యంతో ఎదగాలన్నారు. సమాజానికి, దేశానికి సేవ చేసే ఆలోచన విధానాన్ని కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విశ్రాంత సైనికోద్యోగులను సత్కరించారు. విశ్రాంత త్రివిధ దళాల ఉద్యోగులు కమాండర్ ఆర్.కె గోస్వామి, కల్నల్ వెంకట గణపతి, కెప్టెన్ దాడి నారాయణ రావు, సీపీఓ ఏ.వెంకట రమణ, సుబాన్ షేక్, నాయక్ సుబేదార్ శ్రీధర్ బాబులను సత్కరించారు. వారి సేవలను ఈ సందర్భగా శ్లాఘించారు. అనంతరం విద్యార్థులతో కలసి ప్రతిజ్ఞ చేసారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ.నరసింహ రావు, టి.కోటేశ్వర్రి, వి.విజయలక్ష్మి, ఎన్.కె. భట్టి, ఎస్ఎన్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్, అకడమిక్ డీన్ ఆచార్య ఎస్.కిషోర్ బాబు, డీన్ జి.ప్రసాద్, జాలాది రవి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ ప్రకాష్, విభాగాధిపతులు, ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఉద్యానవనంలో నాటిన పలు పండ్ల మొక్కలను నగరానికి చెందిన కీర్తి పట్నాయక్ అందించారు.

క్లాసిఫైడ్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8885687610,
7981904385

అధ్యాపకుల పదవీ విరమణ వయస్సు పెంపు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల అధ్యాపకుల పదవీ విరమణ వయసును 62 నుండి 65 సంవత్సరాలకు పెంచిన సందర్భంగా జెఎన్‌టియుకె ప్రాంగణంలో బుధవారం సాయంత్రం విసి కాన్ఫరెన్స్ హాలు నందు గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు యూనివర్సిటీ అధికారులు మరియు అధ్యాపకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు సాధించేందుకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సీనియర్ అధ్యాపకుల సేవలను వినియోగించుకునేందుకు వారి సర్వీస్‌ను 62 నుండి 65 సంవత్సరాలకు పొడిగించడం హర్షణీయమని పేర్కొన్నారు. అధ్యాపకుల పదవీ విరమణ వయస్సును మరో మూడేళ్లకు పెంచడం వలన యూనివర్సిటీ మరింత అభివృద్ధిపథంలో పయనిస్తుందని, పూర్వ విద్యార్థుల సహకారం మరింత పెంపొందుతుందన్నారు. ఎన్ఐఏ, న్యాక్ గుర్తింపు, కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు, డిఎస్‌టి & రీసెర్చ్ గ్రాంట్లు, కన్సల్టెన్సీ సేవలు, స్టార్టప్‌లు, వినూత్న అవిష్కరణలు చేపట్టేందుకు అవకాశం లభిస్తుందన్నారు. సీనియర్ అధ్యాపకులకు ఇది ఒక గొప్ప అవకాశమని, సీనియర్ అధ్యాపకులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకుని యూనివర్సిటీ మరియు రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా అనుభవజ్ఞులైన సీనియర్ అధ్యాపకుల నైపుణ్యాలను మరింత వినియోగించుకునేందుకు, పరిశోధనలు చేపట్టేందుకు వీలు కలుగుతుందని, ఆధునిక సాంకేతిక అంశాలపై విద్యార్థులు మరింత పట్టు సాధించేందుకు వీలు కలుగుతుందన్నారు.

అనంతరం యుసిఇకె టీచింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.వి.శ్రీనివాసులు, సీనియర్ ప్రొఫెసర్‌లు డా.ఎన్.శ్రీనివాసకుమార్, డా.వి.రవీంద్రనాథ్, డా.వి.సుబ్బారావు, డా.జి.పద్మజారాణి తదితరులు అధ్యాపకుల పదవీ విరమణ వయస్సును 62 నుండి 65 సంవత్సరాలకు పెంచడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి గారికి, రాష్ట్ర ఉన్నత విద్యా శాఖా మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ గారికి, రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ.కె.హేమచంద్రా రెడ్డి గారికి, ఉన్నత విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ జె.శ్యామలరావు, ఏపీఎన్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, డైరెక్టర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ, (విశాఖ సమాచారమ్): ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకున్నారు ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల నాయకులు కిండంగి రామారావు మాట్లాడుతూ మతోన్మాద బిజెపి ఆర్ఎస్ఎస్ దాడుల నుండి ఆదివాసుల్ని కాపాడాలని డిమాండ్ చేశారు. 1994 ఆగస్టు 9 న ఆదివాసుల హక్కులు సంస్కృతి ఆచారాలు గుర్తింపుచాలని ప్రపంచ ఐక్యరాజ్యసమితి డిక్లరేషన్ ఆమోదించింది. ప్రపంచ వ్యాప్తంగా 90 దేశాలలో సుమారు 40 కోట్ల మంది ఆదివాసి గిరిజనులు జీవిస్తున్నారు. 75 ఆదిమ జాతి తెగల హక్కులు గుర్తింపుటకు కేంద్ర బిజెపి ప్రభుత్వం నిరాకరిస్తోంది. అడవులపై ఆదివాసులు సాధించిన హక్కులు తొలగించి కార్పొరేట్ కంపెనీలకు ప్రవేశం కల్పించాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తూ పార్లమెంట్ సమావేశంలో అటవీ హక్కుల చట్టానికి వ్యతిరేకంగా సూతన పాలసీ విధానం చట్ట రూప దాల్చింది. ఆదివాసులకు ప్రమాదకరమైన చట్టం నుండి ఆదివాసులకు రక్షణ కోసం పోరాటం చేయవలసిందేనన్నారు. కానీ నేటికీ ఆదివాసులు హక్కులు గుర్తించడానికి ప్రభుత్వాలు నిరకరిస్తున్నాయి. ప్రపంచ నలుమూలల ఆదివాసులకు ఆగస్టు 9 హక్కుల దినంగా ప్రభుత్వం ప్రకటించి సెలవు దినముగా ప్రకటించాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తుంది.

భారత రాజ్యాంగం 5వ 6 షెడ్యూల్ ప్రకారం అడవులపై నివసిస్తున్న ఆదివాసులకు సహజ వనరులపై హక్కు కల్పించింది కానీ నేటి వరకు ఆదివాసులకు కల్పించిన చట్టాలు హక్కులు అమలు చేయకుండా గత పాలకులు కార్పొరేట్ శక్తులకు తరతరాలుగా అన్యాయం చేశారు. భూ బదలాయింపు 1/70, చట్టం అటవీ హక్కుల చట్టం , పీసా చట్టం గ్రామసభ అధికారాలు నిర్వీర్యం చేస్తూ రాజ్యాంగ యాత్ర పరిపాలన కొనసాగిస్తూ ఆదివాసులకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తున్నాయి.

పాలవరం నిర్వాసితులకు పరద సాయం కనీసం అందించడం లేదు పంద రోజులపాటు ఈ గ్రామాలకు వరద నీటి ఉన్నయన్న విషయం ప్రభుత్వం తెలిసి కూడాను ఆర్ఆర్ ప్యాకేజి ఇవ్వకుండా తీవ్రంగా అన్యాయం చేస్తూ వచ్చాయి. పాలవరం ప్రాజెక్టు నిర్మాణ విషయంలో ఆదివాసులకు నిండముంచి అభివృద్ధి సాధించాలని ప్రభుత్వాలు రోజు గొప్పలు చెప్పుకుంటున్నాయి. పాలవరం నిర్మాణం చేపడితే మునిగిపోయే ఆదివాసుల కు కనీస సౌకర్యాలు కల్పించకుం డా ఆదివాసుల హక్కులు తుంగలో తొక్కుతున్నారు.

నాన్ షెడ్యూల్ ఆదివాసి గ్రామాలు షెడ్యూల్ ప్రాంతంలో చేర్చాలని రాష్ట్రవ్యాప్తంగా 1500 ఆదివాసి గ్రామాలను షెడ్యూల్ ప్రాంతంలో కలపాలని ఆదివాసులు అనేక రూపంలో ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు కనీస చర్యలు చేపడం లేదు

ఆదివాసుల జీవన స్థితిగతులను ఛిన్నాభిన్నం చేయడానికి యూనిఫామ్ సివిల్ కోడును బిజెపి,(ఆర్ఎస్ఎస్) కుట్రలో భాగంగా చట్టబద్ధం చేయాలని పార్లమెంట్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదానికి ఒత్తిడి చేస్తున్నారు .

యూసీసీ సివిల్ కోడ్ ప్రకారం భారత రాజ్యాంగ విరుద్ధ పాలన సాగించడానికి బిజెపి నరేంద్ర మోడీ పత్రికి చేస్తున్నారు. మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి కోసం నరేంద్ర మోడీ దేశ ఐక్యతను దెబ్బ కొడుతున్నారు.

ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని హక్కుల దినంగా ప్రభుత్వం ప్రకటన చేయాలని గిరిజనులకు ఉన్న హక్కులు చట్టాలు కాపాడాలని అడవి మీద సర్వహక్కు ఆదివాసులకు ఉండాలని గిరిజన ప్రాంతంలో ఉపాధి అవకాశాలు 100% గిరిజనులకే కేటాయించాలని ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తుంది.

ప్రపంచవ్యాప్తంగా ఆదివాసుల తల్లి భాషకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదివాసుల ప్రాణ త్యాగాల తో సాధించుకున్న విద్య హక్కు, వైద్యం హక్కు, ఉపాధి హక్కు భూమి హక్కు, గ్రామ పీసా, చట్టాలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేయడం జరుగుతుంది.

ప్రస్తుత పాలకులు కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు ఆదివాసుల హక్కులు కాలరాస్తూ విద్య, వైద్యం అందకుండా అభివృద్ధికి దూరంగా నెట్టబడ్డ ఆదివాసులకు మరింత అన్యాయం చేయడానికి పాలకులు మత ఉన్మాదం సృష్టించి గిరిజనుల హక్కులు చట్టలు తొలగిస్తున్నారు. మణిపూర్లో మండుతున్న మత ఉన్మాద మంటలను ఆర్పడానికి మతసామరస్యాన్ని నెలకొల్పడానికి నరేంద్ర మోడీకి సమయం లేదు కానీ దేశ రక్షణయే నా బాధ్యత అంటూ దేశ విదేశాల్లో వెళ్లి గొప్పలు చెప్పుకుంటున్నారు మణిపూర్ చిన్న రాష్ట్రాన్ని కాపాడలేని నరేంద్ర మోడీ అమిత్ షా పాలకులు ఈ దేశానికి ఆదివాసులకు ఏ విధంగా రక్షణ కల్పిస్తారని అన్నారు. భరతమాత కి జై అంటూ రాజకీయంలో పచ్చిన నరేంద్ర మోడీ భరతమాతకి నగ్నంగా నడిరోడ్డు మీద నడిపిస్తే ఏం చేస్తున్నారని ప్రశ్నించడం జరిగింది. గతంలో గుజరాత్ సిక్కుల ఊచకోత, నేడు మణిపూర్లో వాగ్ ,కుక్కిల అల్లరి ముఠాలతో లైంగిక దాడి హింసకండలు కొనసాగిస్తున్నారు.

ఆదివాసులు ఆర్థికంగా సామాజికంగా తరతరాలుగా దూరంగా ఉన్నారు. ఇటువంటి వ్యవస్థ రూపుమాపడం కోసం ఆదివాసులు ఐక్యమై మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని ఆదివాసి గిరిజన సంఘం ఈ సందర్భంగా పిలుపునిస్తుంది.

ఈ కార్యక్రమంలో చొపి పంచాయతీ సూపర్ (సర్పంచ్) జినబంధు గిరిజన సంఘం నాయకులు ఎస్. మల్లేష్ బి. కోగేష్ గ్రామ పెద్దలు మదునాయుడు, సుంకరయ్య, ప్రభుదాస్, రాజకుమార్, ఆనంద్, మోహన్, కిరణ్, (ఎంపిటిసి -జానకి,) బాలు, గుండు, మాణిక్యం, రాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

డీసీఎంఎస్ కు పూర్వ వైభవం తీసుకొస్తాం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): డీసీఎంఎస్ సంస్థకు పూర్వవైభవం తీసుకొస్తామని డీసీఎంఎస్ చైర్మన్ పల్ల నర్సింగరావు అన్నారు. బుధవారం స్థానిక డీసీఎంఎస్ ఆవరణలో జరిగిన పదవీ ప్రమాణస్వీకారం ఉత్సవం కార్యక్రమంలో నర్సింగరావు ప్రమాణ స్వీకారం చేశారు. చోడవరం శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నర్సింగ్ రావు మాట్లాడుతూ అనకాపల్లి డి సి ఎం ఎస్ చరిత్ర గల సంస్థ అని మంత్రి అమర్నాథ్, పార్లమెంట్ సభ్యురాలు సత్యవతి, ప్రభుత్వ విప్ చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ సంస్థ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. విలువైన ఆస్తులు ఉన్న డీసీఎంస్ ఆవరణలో గతంలో ప్రతిపాదించిన పెట్రోల్ బంక్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. చోడవరం శాసనసభ్యుడు ధర్మశ్రీ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో డీసీఎంఎస్ నిర్వీర్యమైపోయిందని దీనిని అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చేందుకు చైర్మన్ నర్సింగరావు దృష్టి సారించాలన్నారు. ఎంపీ సత్యవతి తమ సొంత నిధుల నుండి డీసీఎంఎస్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. నర్సింగ్ రావు సామాన్య కార్యకర్త నుండి పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేసే ఈనాడు ఈ గౌరవానికి అర్హుడయ్యాడని అన్నారు. పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందని అయితే ముందు వెనక మాత్రమే అవుతాయని కార్యకర్తలు గుర్తించాలన్నారు. వైకాపా రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ మాట్లాడుతూ బీసీలకు సమున్నతమైన స్థానం కల్పించిన నాయకుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని అన్నారు. ఏ ప్రభుత్వంలోను ఇవ్వనంత ప్రాధాన్యత యాదవ కులస్తులకు జగన్ మోహన్ రెడ్డి కల్పించారని, అందుకు ఉదాహరణ విశాఖ మేయర్, ఎమ్మెల్సీలు వంటి అనేక పదవులు జిల్లాలో కల్పించారన్నారు.

అలాగే ఇతర బీసీ కులస్తులకు కూడా అంతే ప్రాధాన్యత గల పదవులను ఇచ్చారన్నారు. డీసీఎంస్ కార్యాలయం ఆవరణ అన్ని విధాల అభివృద్ధి చెందేందుకు ఎంపీ డాక్టర్ సత్యవతి సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి బీసీలే వెన్నుదన్నని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా గెలిచేందుకు బీసీలు తమ వంతు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ పిల్లా దామోదర నర్సింగరావు (గాంధీ), వైసీపీ నాయకులు బోండా రాంబాబు, సేనాపతి సత్యారావు ఏడువాక సత్యారావు, కరక సోమునాయుడు, కాంట్రేగుల దేవిడ్, పినబోయిన అప్పారావు డిసిఎంఎస్ డైరెక్టర్లు తదితరులు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. సందర్భంగా చోడవరం నియోజకవర్గం లోని వైకాపా కార్యకర్తలు, యాదవ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున గజమాలతో డీసీఎం చైర్మన్ నర్సింగరావును ఘనంగా సత్కరించారు.

ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్నదానం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): కాపు సంక్షేమ సేన మూడవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ హోంమంత్రి దేగోండి హరి రామ జోగయ్య పిలుపు మేరకు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు నగిరెట్టి గంగ బాబు ఆధ్వర్యంలో బుధవారం యలమంచిలి ప్రేమ సమాజంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాపు సంక్షేమ సేన కార్యదర్శి నక్కా శివశంకర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా శేషగిరిరావు, పీసం చంద్రరావు, ఆకుల వెంకటేష్, యాదగిరి గోవింద తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా ప్రారంభమైన 'నా నేల నా దేశం' కార్యక్రమం

విజయవాడ, (విశాఖ సమాచారమ్): దేశం కోసం ప్రాణాలర్పించిన ధైర్యవంతులకు నివాళులర్పించేందుకు దేశవ్యాప్తంగా "మేరీ మాటీ మేరా దేశ్-మిట్టి కో నమన్, వీరన్ కో వందన్" కార్యక్రమం ఈరోజు ప్రారంభమయింది. ప్రారంభించబడింది. ఈ నెల 30 వరకు కార్యక్రమం అమలు జరుగుతుంది. జాతీయ, రాష్ట్ర, గ్రామ, బ్లాక్ స్థాయిలతో పాటు స్థానిక పట్టణ సంస్థల స్థాయి వరకు కార్యక్రమాలను నిర్వహిస్తారు. స్వాతంత్ర్య సమరయోధులు, భద్రత దళాలకు నివాళులు అర్పిస్తూ స్మారక ఫలకాలు లేదా శిలాఫలకాలను ఏర్పాటు చేయడం, అలాగే ధైర్యవంతుల త్యాగాలను గౌరవించే పంచ ప్రాణ్ ప్రతిజ్ఞ, వసుధ వందన్, వీరన్ కో వందన్ వంటి కార్యక్రమాలు ఉంటాయి.

దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం, హైదరాబాద్ ఈరోజు బేగంపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మేరి మట్టి మేరా దేశ్ - మిట్టి కో నమన్, వీరన్ కో వందన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఆర్ఐఎఫ్ చాంద్రాయణగుట్ట అసిస్టెంట్ కమాండెంట్ ఎకె పాండే, సిఆర్ఐఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ దీపక్, హవల్దార్ వినాయక పాండురంగాలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జేసిఎంఎస్ కార్పొరేటర్ శ్రీమతి టి.మహేశ్వరి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ప్రముఖులు, విద్యార్థులు మొక్కలు నాటి పంచప్రాణ ప్రతిజ్ఞ చేశారు.

నా భూమి-నా దేశంలో భాగంగా మొక్కలు నాటిన ఎంపీపీ,జెడ్పీటీసి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా బుధవారం నాడు యలమంచిలి ఎంపీపీ బోడెపు గోవింద్ పులపర్తి, కృష్ణాపురం గ్రామాలలో నా భూమి-నా దేశం శిలా ఫలకాన్ని ఆవిష్కరించి మొక్కలు నాటారు.అదే విధంగా మండలంలో మేజర్ పంచాయతీ ఏటికొప్పాక గ్రామంలో జెడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి ప్రభుత్వ పాఠశాలలో శిలా ఫలకాన్ని ఆవిష్కరించి మొక్కలు నాటి పాఠశాల విద్యార్థుల ర్యాలిని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ దేశ సంక్షేమం కోసం ప్రాణత్యాగాలు చేసిన స్థానిక మహనీయులు, సాహసవంతులు, వీరులను స్మరించుకున్నారు.పుట్టుకతో ఈ నేలపై బంధం పెంచుకున్న మనం దేశభక్తి స్ఫూర్తిని ప్రతి ఒక్కరిలో నింపుకోవాలని

పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు కొండబాబు, నూకి నాయుడు,కో-అప్షన్ సభ్యులు నిద్ధ నూకేశ్వరరావు, మండల స్థాయి అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు సేనాపతి రాము, మురి రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776